ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 26 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 160 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాజేంద్రనగర్‌లో డ్రగ్స్ కలకలం



● 4లో



# అక్రమ నిర్మాణాలను.. వదిలేది లేదు

తాగునీటి జలాశయాల్లోకి వాటి మురుగుకాల్వలు

- అలా వదిలేస్తే ముఖ్యమంత్రిగా విఫలమైనట్టే కదా!
- కబ్జాల నుంచి చెరువులకు విముక్తే లక్ష్యం
- హైదరాబాద్‌ను విపత్తుల నుంచి కాపాడేందుకే..
- ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే వ్యక్తులైనా వదలం
- కక్షసాధింపుల్లేవు.. రాజకీయాలకు సంబంధం లేదు
- హరేకృష్ణ టవర్స్ అనంత శేష స్థాపనలో రేవంత్

**హైదరాబాద్ , ఆగస్టు 25:(అక్షరం న్యూస్)**

నగరంలోని అక్రమ కట్టడాల కూల్చివేతకు స్ఫూర్తి 'భగవద్గీత' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ధర్మాన్ని రక్షించేందుకు 'గీత'లో శ్రీకృష్ణుడు బోధించిన యుద్ధనీతి స్ఫూర్తితోనే ప్రజల జీవన విధానంలో, సంస్కృతిలో భాగమైన చెరువులను సంరక్షించే మహాయజ్ఞానికి తమ ప్రభుత్వం నాంది పలికిందన్నారు. "ప్రజా ప్రతినిధులు విధి నిర్వహణలో భాగంగా తెలియకుండా కొన్ని తప్పులు చేస్తుంటారు. వాటిని సవరించుకోడానికి తెలిసి కొన్ని మంచిపనులు కూడా చేయాలన్నది నా ప్రగాఢ విశ్వాసం.

ఆ క్రమంలోనే చెరువులను కబ్జాదారుల చెర నుంచి విముక్తి చేయాలన్న ఏకైక లక్ష్యంతో.. మా మీద ఎంత ఒత్తిడి వచ్చినా, ఎవరినీ వదలకుండా ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఆదివారం హరేకృష్ణ భక్తి ఉద్యమం ఆధ్వర్యంలో కోకాపేటలో చేపట్టిన హరేకృష్ణ హెరిటేజ్ టవర్స్ నిర్మాణ ప్రక్రియలోని అనంత శేష స్థాపన కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.

మిగతా 2లో..

# హై.. డర్ర్ర్!



## -అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం
## - కొనసాగుతున్న కూల్చివేతలు

**హైదరాబాద్ , ఆగస్టు 25:(అక్షరం న్యూస్)**

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కబ్జాదారుల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను ఆక్రమించి నిర్మాణాలు చేసిన, చేస్తున్న వారిని గడగడలాడిస్తోంది. కేవలం 42 రోజుల్లో చిన్న, పెద్ద భవనాలన్నీ కలిపి దాదాపు 70కి పైగా అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా శనివారం ఖానామెట్ గ్రామ పరిధిలో ప్రముఖ సినీనటుడు నాగార్జునకు చెందిన ఎన్. కన్వెన్షన్ ను కూల్చివేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చెరువులను చెరపట్టిన వారిలో ఎంతటి వారున్నా వదిలేది లేదని దూకుడు ప్రదర్శిస్తుండడం ఆసక్తికరంగా మారింది.

**హైడ్రా కూల్చివేతలు ఇవే..!**

జూలై 12: హైడ్రా ఏర్పాటుఆగస్టు 6: గాజులరామారం, దేవేందర్‌నగర్‌లో 52 అక్రమ నిర్మాణాల కూల్చివేత7: నందగిరిహిల్స్, జూబ్లీహిల్స్‌లో 17 నిర్మాణాల తొలగింపు10: శాస్త్రీపురంలోని బూమ్‌రుఖ్ ఉద్ దవాళ్ చెరువులో అక్రమ నిర్మాణాలు నేలమట్టం15: నిజాంపేట కార్పొరేషన్, ప్రగతినగర్ ప్రాంతంలోని ఎర్ర చెరువు (ఎఫ్‌టీఎల్) భూమిలో మూడు, ఐదంతస్తు భవనాలు..18: గండిపేట మండలం అప్పోజిగూడ పంచాయతీలోకి వచ్చే మూడు భవనాలు, చిలుకూరు పరిధిలోని ఒక భవనం కూల్చివేత24: ఖానామెట్‌లోని సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్‌ను కూల్చివేశారు.

## జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేతలకు రంగం సిద్ధం!.



## దూకుడు పెంచిన హైడ్రా..

**హైదరాబాద్ , ఆగస్టు 25: (అక్షరం న్యూస్)**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెందినదేనంటూ కాంగ్రెస్ పార్టీ పదేపదే చెబుతున్న జన్వాడలోని ఫామ్ హౌస్ కూల్చివేతకు హైడ్రా దూకుడు పెంచినట్టు తెలుస్తోంది. ఈ దిశగా దూకుడు పెంచినట్టుగా సమాచారం. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత ప్రముఖుల అక్రమ నిర్మాణాలే టార్గెట్‌గా దూసుకుపోతున్న హైడ్రా..

మిగతా 2లో..

# తప్పు చేస్తే క్షమించను..

## అధికారులకు మంత్రి పొంగులేటి వార్నింగ్

**హైదరాబాద్ , ఆగస్టు 25:(అక్షరం న్యూస్)**

రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. సబ్ రిజిస్ట్రార్లు, డీఐజీలు, జాయింట్ డీజీలు, ఐజీ, అదనపు ఐజీ స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా సమావేశంలో రెవెన్యూ శాఖ అధికారులపై మంత్రి కోపడ్డారు. పలువురి అధికారుల పనితీరు బాలేదని.. మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువ పెంపుపై సమావేశంలో చర్చ జరిగింది. ఉద్యోగుల సమస్యలు, బకాయిలతోపాటు పలు అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలపై అధ్యయనం కోసం అధికారులు ఇటీవలే వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. వారు తెచ్చిన నివేదికలను మంత్రి పరిశీలించారు.

మిగతా 2లో..



# గ్రేటర్‌లో 9 సర్కిళ్లలో ఎస్ఈల బదిలీలు

**హైదరాబాద్ , ఆగస్టు 25: (అక్షరం న్యూస్)**

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) గ్రేటర్ పరిధిలోని 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ల(ఎసఈ)ను బదిలీ చేస్తూ సీఎండీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బంజారాహిల్స్ సర్కిల్ ఎస్ఈ చంద్రశేఖర్‌ను సైబర్‌సిటీ సర్కిల్ ఎస్ఈగా, మేడ్చల్ సర్కిల్ ఎస్ఈ డీఎస్ మోహన్‌ను రాజేంద్రనగర్ సర్కిల్‌కు బదిలీ చేశారు. సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఈ రవికుమార్‌ను మేడ్చల్ సర్కిల్‌కు, సంగారెడ్డి సర్కిల్ ఎస్ఈ మాధవరెడ్డిని సరూర్‌నగర్ సర్కిల్‌కు, సరూర్‌నగర్ సర్కిల్ ఎస్ఈ కరుణాకర్‌బాబును బంజారాహిల్స్ సర్కిల్‌కు, సైబర్‌సిటీ సర్కిల్

మిగతా 2లో..




# 70 వసంతాలు..70 అడుగులు

- వేగంగా ఖైరతాబాద్ మహా గణపతి పనులు
- 90 శాతం పూర్తి, తుది మెరుగుల్లో విగ్రహాలు
- రేయింబవళ్లు శ్రమిస్తున్న 150 మంది నిపుణులు
- ఈసారి సప్తముఖ మహాశక్తి గణపతిగా దర్శనం



# నూటికి నూరుశాతం కుల జనగణన చేస్తాం

## బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




● 4లో

## హైడ్రా కూల్చివేతలపై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు..

-ప్రభుత్వ భవనాలను కూడా కూల్చేస్తారా?
-నెక్లెస్‌రోడ్‌ను కూడా తొలగిస్తారా?.
-జీహెచ్ఎంసీ కార్యాలయం పరిస్థితేంటి?.
-ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



2లో..

## జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేతలకు

# రంగం సిద్ధం!.

(మొదటిపేజీ తరువాయి)

111 జీవో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జన్వాడ ఫామ్ హౌస్‌పై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది.కూల్చివేతలకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. మరోవైపు.. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన మల్లారెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిర్మాణాలపై చర్యలకు కూడా సిద్ధమైనట్టు తెలుస్తోంది. మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు భారీగా ఫిర్యాదులు అందిన విషయం తెలిసిందే. కాగా వారం రోజుల వ్యవధిలో ఏకంగా 70కి పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది.కాగా జన్వాడలోని ఫామ్ హౌస్ కేటీఆర్‌దేనంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ ఫామ్ హౌస్ తనది కాదని కేటీఆర్ ఇదివరకే చెప్పారు. ఇటీవలే మీడియాతో మాట్లాడిన ఆయన.. తనకు ఎలాంటి ఫామ్ హౌస్ లేదని, జన్వాడలో ఉన్న ఫామ్ హౌస్ తన స్నేహితుడిదని చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ ఫామ్ హౌస్‌ను లీజుకు తీసుకున్నానని కేటీఆర్ చెప్పారు.

టార్గెట్‌లో మల్లారెడ్డి?

చెరువుల్లో ఆక్రమణల కూల్చివేత యథావిధంగా కొనసాగుతుందని హైడ్రా వర్గాలు చెబుతున్నాయి. దీంతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినవారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కాగా మేడ్చల్ జిల్లా పరిధిలోని మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన కళాశాలలు, హాస్టళ్లు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, ప్రభుత్వ స్థలాల్లో ఉన్నాయన్నది గత కొంత కాలంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తదుపరి కూల్చివేతలు మల్లారెడ్డికి సంబంధించిన నిర్మాణాలేనని ప్రచారం జరుగుతోంది.

మల్లారెడ్డికి సంబంధించిన పలు ఆక్రమణలపై కోర్టు స్టేలు ఉండగా.. ఇటీవల కాప్రా సర్కిల్ పరిధిలోని నిర్మాణంపై స్టే వెకేట్ అయినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకునేందుకు మేడ్చల్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్‌లోని 1.5ఎకరాలను ఆక్రమించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనురాగ్ యూనివర్సిటీ భవనాలు నిర్మించారని ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణలపైనా చర్యలుంటాయని ప్రచారం జరుగుతోంది. మరి హైడ్రా ఎప్పుడు రంగంలోకి దిగుతుందో వేచిచూడాలి.

# అక్రమ నిర్మాణాలను వదిలేది లేదు..

(మొదటిపేజీ తరువాయి)



ఆయనకు విద్యార్థులు వేద మంత్రోచ్ఛారణలతో ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజలో పాల్గొన్న అనంతరం సీఎం కీలకోపన్యాసం చే శారు. "హైదరాబాద్‌ను వరదల నుంచి సంరక్షించడం కోసం ఆనాడు నిజాం ప్రభుత్వం.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి నిపుణుల సూచనలతో హియాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను నిర్మించింది.
మొన్నటికి మొన్న కృష్ణా, గోదావరి ఎండిపోయి, వేసవిలో తాగునీటి సమస్య వస్తే.. ఈ జలాశయాలే నగరవాసుల దాహార్తిని తీర్చాయి. అలాంటిది కొంతమంది శ్రీమంతులు, గొప్పవ్యక్తులుగా పేరుపొందిన వారు చెరువుల్లో ఫాంహౌసలు నిర్మించుకొని, వాటి నుంచి పారే మురుగు కాల్వలను నగరానికి తాగునీరు సరఫరా చేసే జంట జలాశయాల్లో కలిపారు. సామాన్యుల తాగునీటి చెరువుల్లో మురుగు నీరు కలపడాన్ని చూస్తూ ఊరుకొంటే, అక్రమ నిర్మాణాలను అలానే వదిలేస్తే ఇక నేను ప్రజాప్రతినిధిగా విఫలమైనట్టా? కాదా?" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే తనపై ఎంత ఒత్తిడి వచ్చినా, మిత్రులకు ఫాంహౌసలున్నా.. ఏవీ వదలకుండా హైడ్రా సంస్థను ఏర్పాటు చేశామని, చెరువుల్లో ఉన్న అక్రమ కట్టడాలను కూలగొడుతున్నామని ఆయన వివరించారు.

కక్ష సాధింపులకు తావు లేదు..

చెరువులను ఆక్రమించిన వారిలో కొందరు ప్రభుత్వాన్ని, సమాజాన్ని అత్యంత ప్రభావితం చేయగలిగిన స్థానాల్లో ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు. మరికొందరు ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములుగానూ ఉండవచ్చునని, అయినా.. వాటన్నింటినీ పట్టించుకోదలచుకోలేదన్నారు. ఇది రాజకీయాలకు సంబంధం లేనిదని, కొందరు రాజకీయ నాయకులను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన కార్యక్రమం కాదని స్పష్టం చేశా రు. ఇందులో ఎలాంటి కక్ష సాధింపులకు తావు లేదని పేర్కొన్నారు. "ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే అది మన మీద కక్ష కడుతుంది.
ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో చెన్నై, ఉత్తరాఖండ్, కేరళలోని వయనాడ్ ఉదంతాలను చూశాం. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అయినా హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. అందుకే నగరంలోని చెరువులను కాపాడే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంది. ఎవరేమి అనుకున్నా, మా మీద ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా.. వాటన్నింటినీ పక్కనబెట్టి మరీ చెరువులను ఆక్రమించుకున్న వాళ్ల భరతం పడతాం. మా ప్రభుత్వం తలపెట్టిన ఈ ధర్మ యుద్ధానికి ప్రజలంతా అండగా నిలవాలి, సహకరించాలి" అని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్న భోజనానికి హరేకృష్ణ సహకారం..

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు హరేకృష్ణ సంస్థ సహాయం కోరినట్లు సీఎం రేవంత్ తెలిపారు. దీంతోపాటు నగరంలోని ఉస్మానియా, గాంధీ, నిమ్స్, నిలోఫర్, క్యాన్సర్ ఆస్పత్రికి వచ్చే నిరుపేదలకు నాణ్యమైన భోజనం అందించేందుకు అక్షయపాత్ర సహకారం అవసరమని అన్నారు. భోజన కేంద్రాల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. హరేకృష్ణ సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికీ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హరేకృష్ణ హెరిటేజ్ టవర్స్ నిర్మాణంతో నగరం ఆధ్యాత్మిక ధామానికి నెలవుగా మారుతుందన్నారు. చెరువుల పరిరక్షణకు సీఎం రేవంత్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదన్నారు. హైడ్రా పనితీరును కొనియాడారు. కాగా, ప్రజలను చైతన్యమార్గంలో నడిపించడమే ఈ మహా నిర్మాణం ముఖ్య ఉద్దేశమని అక్షయపాత్ర వ్యవస్థాపకుడు మధుపండిట్ దాస తెలిపారు. శ్రీరామ, వెంకటేశ్వర, కృష్ణబలరామ అవతార తదితర దేవాలయాల సమూహంతోపాటు అత్యాధునిక వసతులతో కూడిన సభా మందిరాలు, ధ్యాన కేంద్రాలను హెరిటేజ్ టవర్స్‌లో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో హరేకృష్ణ ఉద్యమం తెలుగు రాష్ట్రాల బాధ్యుడు సత్యగౌరస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా మందిర నిర్మాణానికి వాతం మహేశ్, ప్రదీప్ అగర్వాల్ రూ.7.5 కోట్ల చెక్కును సీఎం రేవంత్ చేతులమీదుగా నిర్వాహకులకు అందించారు.

# 70 వసంతాలు..70 అడుగులు

హైదరాబాద్ ఆగస్టు 25:(అక్షరం న్యూస్)

ఖైరతాబాద్‌గణపతి అంటే ఆ క్రేజే వేరు. నగర దారులన్నీ అటు వైపే అన్నట్లు 11 రోజులపాటు అక్కడి పరిసరాలు జనసంద్రంగా మారుతుంటాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ, విదేశాల నుంచి అనేకమంది లంబోధరుడి దర్శనం కోసం తరలివస్తుంటారు. చివరిరోజు నిమజ్జనం నాడూ భక్తజనం శోభాయాత్రలో భారీగా పాల్గొంటుంది. 70 సంవత్సరాల ఖైరతాబాద్ గణపతి ఉత్సవాల సందర్భంగా తొలిసారి 70 అడుగుల ఎత్తుతో పూర్తిగా మట్టి, సహజ రంగులతో పర్యావరణహితంగా గణపయ్యను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మట్టి పనులు పూర్తికాగా.. రంగులద్దే పనులు రెండురోజుల క్రితం ప్రారంభమయ్యాయి.

రాహు, కేతువులతోపాటు అయోధ్య బాలరాముడు విగ్రహం

ఖైరతాబాద్ గణపతిని ప్రతియేటా అప్పటి తిథి, నక్షత్రాలకనుగుణంగా కాలమానం ప్రకారం ఏ విధంగా పూజిస్తే సర్వజనులకు హితం కలుగుతుందనే విషయమై పండితులతో చర్చించి నిర్ణయిస్తారు. ఈసారి సప్తముఖ మహాశక్తి గణపతిగా నామకరణం చేసి అదే రూపంలో తయారు చేస్తున్నారు. ఏడు ముఖాల్లో ఓవైపు త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు...మరోవైపు అమ్మవార్లు సరస్వతి, మహాలక్ష్మి, పార్వతి, మధ్యన గణపతి ఉన్నారు. 14 చేతుల్లో గణపతి కుడివైపు చక్రం, అంకుశం, గ్రంథం, శూలం, కమలం, శంఖు, ఆశీర్వాదాలు ఉండగా ఎడమ చేతిలో రుద్రాక్ష, పాశం, పుస్తకం, వీణ, కమలం, గద, లడ్డూ ఉంటుంది. ఈసారి అయోధ్య బాలరాముడిని గణపతికి కుడివైపున 12 అడుగుల ఎత్తుతో చూడముచ్చటగా తయారు చేశారు.

రాత్రింబవళ్లు నిర్మాణ పనులు

విగ్రహ ఏర్పాటులో భాగంగా షెడ్డుతో మొదలయ్యే పనులను ఆదిలాబాద్‌కు చెందిన నర్సయ్యతోపాటు 25 మంది నిపుణులు శ్రమించి ఎంతటి బలమైన గాలులు వీచినా కదలకుండా 70 అడుగులకు పైగా ఎత్తుతో ధృఢంగా తయారు చేశారు. వెల్డింగ్ పనులను మచిలీపట్నం చెందిన నాగబాబుతోపాటు 23 మంది నిపుణులు రాత్రింబవళ్లు పనిచేయగా చెన్నైకు చెందిన మూర్తి, మరో 25 మంది గణపతి ఔట్‌లైన్ పనులను, ఒడిశాకు చెందిన జోగారావుతోపాటు 20 మంది కళాకారులు రాహు, కేతువు, బాలరాముడు, శివ కల్యాణం, శ్రీనివాస కల్యాణం ఘట్టాలతోపాటు వినాయకుడి ఫినిషింగ్ పనులు చేపట్టారు.
మరో 55 మంది నిపుణులు గణపతిని సహజరంగులతో ముస్తాబు చేయనున్నారు. భారీ గణపతి తయారీ కోసం దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చవుతున్నట్లు ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీపరాజ్ తెలిపారు.
ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ) ఏ మాత్రం వాడకుండా, దానికంటే ధృఢంగా విగ్రహం ఉండేలా పనులు చేశామని, కేవలం సహజ రంగులనే వినియోగిస్తున్నట్లు విగ్రహ ప్రధాన శిల్పి చినస్వామి రాజేంద్రన్ పేర్కొన్నారు.

# హైడ్రా కూల్చివేతలపై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్ : హైడ్రా.. ఇప్పుడీ పేరు ఎవరినోట వచ్చినా, ఎక్కడైనా చూసినా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ్..! ఎప్పుడు తమవంతు వస్తుందో.. బుల్డోజర్ ఏ టైమ్‌లో వచ్చి ఇంటి మీద పడుతుందో అని కబ్జాదారులు నిద్రలేని రాత్రులు గడుపుతున్న పరిస్థితి..! శభాష్ అంటూ సామాన్య జనం నుంచి సెలబ్రిటీల వరకూ హైడ్రా పనితీరును, రేవంత్ సర్కార్‌ను మెచ్చుకుంటూ ఉండగా.
. అంతకుమించి వ్యతిరేకత, విమర్శలు సైతం వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే చాలా మంది ప్రజా ప్రతినిధుల నుంచి హైడ్రా ను తీసేయాలనే డిమాండ్ సైతం వస్తోంది. రోజులో పదుల సంఖ్యలో కట్టడాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తూనే ఉంది. ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపీకి చెందిన మహిళా కాలేజీ సల్కం చెరువు ఆక్రమణలో.. ఓవైసీ ఆస్పత్రి, రిసెర్చ్ సెంటర్ ఓవైసీ, డీఎంఆర్ చెరువులకు దగ్గరలో ఉందని హైడ్రా వీటిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటుందనే చర్చ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున నడుస్తోంది. ఈ క్రమంలో మొత్తం హైడ్రా వ్యవహారంపై అసదుద్దీన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వాటి సంగతేంటి..!?

' కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు. ప్రభుత్వ భవనాలను కూడా కూల్చేస్తారా? నెక్లెస్‌రోడ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది.. నెక్లెస్‌రోడ్‌ను కూడా తొలగిస్తారా?. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నాలాపై నిర్మించారు.. జీహెచ్‌ఎంసీ కార్యాలయం పరిస్థితేంటి?. ప్రభుత్వ కార్యాలయాలు చాలా చోట్ల ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయి. గోల్కొండలో ఉన్న చెరువులో గోల్ఫ్ కోర్టు ఉంది. ఆ గోల్ఫ్ కోర్టులో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గోల్ఫ్ ఆడుతారు. అక్కడికి వెళ్లి చూడండి.. లేదంటే నేను ఫోటోలు కావాలంటే నేను ఇస్తాను. ఎఫ్‌టీఎల్ సమస్యపై మేయర్‌ను కలిసి చెప్పాను.. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూస్తాను' అని అసదుద్దీన్ హాట్ కామెంట్స్ చేశారు. మరోవైపు.. 'వక్ఫ్‌కు వ్యతిరేకంగా బీజేపీ బిల్ ప్రవేశ పెడుతుంది. ముస్లింలను లేకుండా చేయాలని బీజేపీ చూస్తోంది. మజీద్?లు, దర్గాల లాగే వక్ఫ్ ఆస్తులు కూడా ప్రభుత్వ ప్రాపర్టీ కాదు. ఎప్పటి నుంచో ఉన్న వక్ఫ్ ప్రాపర్టీలకు డీడ్ ఎలా ఉంటుంది. మక్కా మసీద్‌కు డీడ్ కావాలంటే ఎక్కడ తేవాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు.

తగ్గేదేలే..!

ఇదిలా ఉంటే.. శ్రీకృష్ణుడి గీతాబోధన అనుసారమే ఈ అక్రమ నిర్మాణాల కూల్చివేత చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువుల ఆక్రమణదారుల్లో ప్రభుత్వాలను ప్రభావితం చేసేవారున్నారని.. ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములైన వారు కూడా ఉండవచ్చున్నారు. సమాజాన్ని ప్రభావితం చేసేవారు ఉండవచ్చుని.. వారెవరిని పట్టించుకోనన్నారు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా వెనక్కి తగ్గకుండా చెరువులను ఆక్రమించిన వారి భరతం పడతామని రేవంత్ క్లియర్ కట్‌గా చెప్పేశారు. కాగా.. భాగ్యనగరంలో జలవనరులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల చెర నుంచి విడిపించటమే ధ్యేయంగా సాగుతున్న హైడ్రా సంచలనాలకు కేరాఫ్‌గా మారింది.

రిపోర్ట్ రె'ఢీ'..!

గత నెల రోజులుగా నగర వ్యాప్తంగా పలు ఆక్రమిత స్థలాల్ని కబ్జాసురుల చెర నుంచి విడిపిస్తున్న హైడ్రా ఇప్పటి వరకు జరిగిన పురోగతిపై ఆదివారం రిపోర్ట్ రెడీ చేసింది. భాగ్యనగరంలో మొత్తంగా18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు హైడ్రా తన నివేదికలో స్పష్టం చేసింది. పల్లంరాజు, అక్కినేని నాగార్జున, సునీల్?రెడ్డికి చెందిన నిర్మాణాలు నేలమట్టం చేసినట్లు వివరించింది. కావేరీ సీడ్స్ యజమాని భాస్కర్?రావు, చింతల్ బీఆర్‌ఎస్ నేత రత్నాకర్?రాజు, ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన కట్టడాలను కూల్చివేసినట్లు రిపోర్ట్‌లో పేర్కొంది. లోటస్?పాండ్, బంజారాహిల్స్, బీజేఆర్ ?నగర్, గాజులరామారం, మన్సూరాబాద్, అమీర్?పేట్? ఏరియాలలో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపింది. ఈ క్రమంలో మీడియా మీట్ నిర్వహించిన అసదుద్దీన్ పాత విషయాలన్నీ బయటికి తీశారు.

# తప్పు చేస్తే క్షమించను..

"అధికారులు తప్పు చేస్తే క్షమించేది లేదు. రెవెన్యూ వ్యవస్థకు మంచి పేరు తీసుకురండి. మానవత్వంతో విధులు నిర్వహించండి. ఎవరిమీద నాకు కోపం లేదు. ప్రభుత్వం స్థలాన్ని పేదవాడికి ఇవ్వాలి. ప్రభుత్వ భూములను బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే ఎంతటి వారినైనా సహించేదిలేదు. అన్ని శాఖల వారీగా నిరంతరం సమీక్ష నిర్వహిస్తుంటా. పదోన్నతుల విషయంలో ఎవరి ప్రమేయంగానీ, పైరవీలుగానీ అవసరం లేదు. అన్ని నేనే చూసుకుంటా. అన్ని శాఖల వారిలా నేను కాదు.. చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాను. రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల తీరుపై సిగ్గుపడుతున్నా. రాబోయే రోజుల్లో అధికారులంతా తలెత్తుకునేలా చేస్తా. ప్రమోషన్ల కోసం రాజకీయ నాయకుల మద్దతు తీసుకొచ్చినా వృథా ప్రయాసే. మీ రాజకీయ నాయకుడికి సంబంధించిన లేఖ తీసుకొస్తే నవ్వుతా. ఎవరైతే ఈ శాఖకు మంచి పేరు తెస్తే వాళ్ళని గుర్తిస్తా. తెలిసి తెలియన్నట్టు నటిస్తే సీరియస్ యాక్షన్ తీసుకుంటా" అని మంత్రి పొంగులేటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

# గ్రేటర్‌లో 9 సర్కిళ్లలో ఎస్ఈల బదిలీలు..

ఎస్ఈ పి.వెంకన్నను హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈగా బదిలీ చేయగా, సంగారెడ్డి సర్కిల్ ఎస్ఈగా శ్రీనాథ్‌ను హైదరాబాద్ సౌత్ సర్కిల్ ఎస్ఈగా సోమిరెడ్డిని నియమించారు.

గ్రీన్‌ల్యాండ్స్ డీఈ సుధీర్‌కుమార్‌కు ఎస్ఈగా ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసీ) ఇస్తూ యాదాద్రి సర్కిల్‌కు బదిలీ చేశారు. గ్రేటర్‌జోన్‌లో 9 సర్కిళ్ల ఎస్ఈలను బదిలీ చేయడం ఇదే మొదటిసారి. త్వరలో సీఈ, డీఈ, ఏడీఈల బదిలీలు ఉంటాయని విద్యుత్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# ఆ ఆటో డ్రైవర్ లే రూ.175 కోట్లు కొట్టేశారు

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో భారీ కుంభకోణానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ%ా% ఆరుగురు పేరిట నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచి రూ.175 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు గుర్తించారు. హైదరాబాద్ పాతబస్తీలోని షంషీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఆరు ఖాతాల్లో నగదు లావాదేవీలపై అనుమానంతో బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశారు.

విచారణలో భాగంగా నకిలీ ఖాతాల్లో అనతికాలంలోనే భారీగా లావాదేవీలు జరిగినట్లు- సైబర్ -కై-మ్ పోలీసులు గుర్తించారు. నిందితులు పేదల పేరుతో ఖాతాలు తెరిచి సైబర్ నేరాలకు పాల్పడ్డారని, వివిధ బ్యాంకుల ఖాతాదారుల నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంకు ఖాతాలకు నగదు జమ అయినట్లు- పోలీసుల విచారణలో తేలింది. నిందితులు నగదును క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్, కాంబోడియా తదితర దేశాలకు తరలించినట్లు పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు.

ఇటీవకాలంలో హైదరాబాద్‌లోనూ సైబర్-కై-మ్ నేరాలు పెరిగిపోవడంతో సైబర్ -కై-మ్ పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ ముఠాల కోసం వేట మొదలుపెట్టిన సైబర్ -కై-మ్ పోలీసులు ఎస్‌బీఐలో నకిలీ ఖాతాల గుట్టురట్టు- చేశారు.

- %ూాఎజవతీఅంవఎవత్ -

%సైబర్ ముఠాలకు అకౌంట్స్ సప్లయ్ చేస్తున్న వారితో పాటు- అకౌంట్ హోల్డర్లను విచారించి డబ్బు రికవరీ చేసే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారు.

ఇలా వెలుగులోకి.

పాతబస్తీ షమ్‌షీర్‌గంజ్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఆరు ఖాతాలలో రూ.175 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఫిర్యాదులందాయి. ఇద్దరు అటోడ్రైవర్లకు చెందిన ఈ రెండు ఖాతాల ద్వారా రెండు నెలల స్వల్ప వ్యవధిలో పెద్ద మొత్తంలో డబ్బు లావాదేవీలు జరిగినట్లు- గుర్తించారు. ఖాతాదారులు సైబర్ మోసాలకు పాల్పడి గుర్తించారు. ఈ ఖాతాలకు ఉన్న లింక్‌లపై విచారణ చేపట్టగా ప్రధాన నిందితుడు దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్నట్లు- సైబర్ పోలీసులు గుర్తించారు.

అతనికి చెందిన ఐదుగురు సహచరులు పేద ప్రజలను బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, సైబర్ నేరాలు, హవాలా కార్యకలాపాలకు కమీషన్ ప్రాతిపదికన ఉపయోగించుకున్నట్లు- పోలీసులు గుర్తించారు. బ్యాంకు ఖాతాలు తెరవడంలో అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేయడంలో షోయిబ్ కీలక పాత్ర పోషించినట్లు- సైబర్ -కై-మ్ పోలీసులు నిర్ధారించారు.

ఖాతాలు తెరిచిన తర్వాత, చెక్కులపై ఖాతాదారుల సంతకాలు చేయించి తన సహచరులలో ఒకరి కస్టడీలో ఉంచినట్లు తేలింది. కాగా ఇందులో కొంత డబ్బును క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్‌కి పంపించారని, ఈకేసులో ప్రధాన నిందితుడి ఆదేశాలను అనుసరించి సహచరులు డబ్బును విత్‌డ్రా చేసినట్లు పోలీసులు గుర్తించారు.

హవాలా మార్గంలో%ా

%పాతబస్తీకి చెందిన ఇద్దరు ఆటో డ్రైవర్‌లు వారి బ్యాంక్ అకౌంట్స్ నుంచి హవాల మార్గంలో దుబాయ్‌కి డబ్బుని ట్రాన్స్‌ఫర్ చేశారు. కొంత నగదు డ్రా చేసి మరో అకౌంట్‌లలో డిపాజిట్ చేశారు. ఆటోడ్రైవర్లతో పాటు మరో నలుగురి వెరసి ఆరు బ్యాంక్ అకౌంట్‌లకు 600 కంపెనీలతో లింకు ఉన్నట్లు- సైబర్ -కై-మ్ బ్యూరో అధికారులు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా డబ్బుని విదేశాలకు పంపారని, అలాగే కొంత డబ్బును హవాలా ద్వారా దుబాయ్, కంబోడియా దేశాలకు పంపించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

కేవలం కమిషన్ మొత్తాలకు ఆశపడే

హైదరాబాద్‌లోని పాతబస్తీకి చెందిన ఆరుగురు అకౌంట్లు- తెరిచారు. రూ.175 కోట్ల ఈ భారీ స్కాంపై సైబర్ సెక్యూరిటీ- బ్యూరో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతోంది.కమీషన్ ఒప్పందంఈ కేసులో కీలక నిందితుడు షోయిబ్‌తోపాటు- ఇతర సహచరులు కొంతమంది పేదలతో ఈ ఏడాది ఫిబ్రవరి నగరంలోని షమ్‌షీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఆరు కరెంట్ ఖాతాలను తెరిచారు. పథకం ప్రకారం నిరుపేదలను ఎంచుకుని వారి పేరిట బ్యాంక్ ఖాతాలను తెరిచేందుకు ఒప్పించి వారికి కమీషన్ ఆశ చూపించారు.

ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలో ఈ ఆరు ఖాతాలలో రూ.175 కోట్లు- లావాదేవీలు జరిపినట్లు బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు విచారణ ప్రారంభించారు. అయితే సైబర్ నేరగాల కోసం పనిచేసిన మహ్మద్ షాహిబ్, బిన్ హమాద్‌లను సైబర్ సెక్యూరిటీ- బ్యూరో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కమిషన్ వస్తుందని వేరొకరి కోసం బ్యాంకు ఖాతా తెరవవద్దని, అనుమానాస్పద లావాదేవీలలో పాల్గొనవద్దని హెచ్చరిస్తున్నారు. బ్యాంకు ఖాతాలను తెరిచి వేరొకరికి వాటిని అప్పగించడం నేరం కిందకు వస్తుందని, మోసగాళ్లు ఇచ్చే కమిషన్ కోసం నేరస్థులుగా మారొద్దని హితవు పలుకుతున్నారు. బ్యాంక్ ఖాతా దారుల సైతం వారి ఖాతా కార్యకలాపాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని పోలీసులు సూచిస్తున్నారు.

పెరిగిన -టె-క్నాలజీని ఆసరాగా చేసుకుని ఇటీ-వల సైబర్ క్రిమినల్స్ మోసాలకు పాల్పడుతున్నారని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఓటీ-పీ, లింక్‌ల పేరుతో క్షణాల్లోనే కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని ఇలాంటి వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# రాష్ట్ర ఖజానాకు దెబ్బ కొడుతున్న రాజస్థానీ సేట్లు

**ఇక్కడ జీరో దందా... నార్త్ లో విలాసవంతమైన రాజభోగాలు**
**రాజస్థానీ వ్యాపారుల దెబ్బకు... దిక్కుతోచని స్థితిలో స్థానిక వ్యాపారులు ....**
**పానిపూరీతో ఎంట్రీ ఇచ్చిన రాజస్థానీలు..**
**జిల్లాలో అన్ని రకాల. వ్యాపారాలను శాసించే స్థాయికి ఎదిగారు ....**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.18/ అక్షరం న్యూస్**

పాని పూరీ తో జిల్లాలో ఎంట్రీ ఇచ్చిన రాజస్థానీలు జిల్లాలోని అన్ని కూడళ్లలో ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్ లను అధిక ధర పెట్టి కిరాయికి తీసుకుని అన్ని రకాల వ్యాపారాలను విస్తరిస్తూ ఇక్కడి చిరు వ్యాపారుల నడ్డి విరుస్తున్నారని పలువురు వాపోతున్నారు. భద్రాద్రి జిల్లాలోని అన్ని ప్రధాన వ్యాపార కూడళ్లతో పాటు, జిల్లా వ్యాప్తంగా దాదాపుగా అన్నీ మండల కేంద్రాల్లోనూ పానీ పూరీ, ఐస్ క్రీమ్, రెడీమేడ్, ఎలక్ట్రానిక్ షాప్స్, ప్లంబింగ్ ,టీ షాప్స్, బైక్ మరియు ఆటోమొబైల్స్, పెయింట్ , ఫాన్సీ , వుడ్ వర్క్ ,మొబైల్ షాప్స్,గిఫ్ట్ ,బెకెరీలు, చాట్ బండి, స్వీట్, పేపర్ అండ్ గ్లాస్ ,గ్లాస్ వర్క్ , అలాగే పీఓపి సిలింగ్ , మార్బుల్ వర్క్స్, టైల్స్ సిట్టింగ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని దుకాణాలు, చేతి వృత్తులలో దుసుకుపోయి రెండు చేతులా ఇక్కడి సంపదను కొల్లగొడుతు జీరో దందాకు తెరలెపుతున్నారు. మన వ్యాపారులు పోటీని తట్టుకోలేని పరిస్థితిలో ఉండగా, రాజస్థానీ సేట్లు మాత్రం తమ వ్యాపార సామ్రాజ్యన్ని విస్తరిస్తూ అంచెలంచెలుగా ఎదిగి నేడు జిల్లాలోని అన్ని రకాల వ్యాపారాలను శాసించే స్థాయికి చేరారంటే ఇందులో ఎటవంటి సందేహం లేదు.

**జీరో దందా కు కేరాఫ్ అడ్రస్ రాజస్థానీ వ్యాపారులు**

ఉదాహరణ కు కొత్తగూడెం పట్టణ అన్ని ఏరియాలలో ప్రధాన వ్యాపారాలన్ని రాజస్థానీ వ్యాపారులవే... వీరు అమ్మే సరకు ఇక్కడి హెూల్ సెల్లర్ల దగ్గర కొనరు. వీరు తెచ్చే సరకు అంత బయట నుంచే వస్తుంది. వీరు అమ్మే సరుకు కు ఇక్కడ స్థానికంగా అమ్మే సరుకు కు చాలా తేడా ఉంటుంది. ముఖ్యంగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్, అలాగే మొబైల్ ఫోన్ల విడిభాగాలు, వీళ్ళు అన్ని నార్త్ స్టేట్ ల నుంచి అందులో అక్కడి రాజస్థానీ డీలర్ల, తయారీదారుల వద్దే కొనుగోలు చేస్తారు. అక్కడి రాజస్థానీ డీలర్లు వీరికి ఇచ్చే మార్జిన్ స్థానికంగా వ్యాపారం చేసే మనవారికి ఇవ్వరు, అందుకే స్థానిక వ్యాపారుకు అమ్మే సరుకుకు వాళ్ళు అమ్మే సరుకు కు ధర కూడా చాలా తేడా ఉంటుంది. కంపెనీ ఏదైతే ఎంది చౌకగా వస్తున్నాయని చాలామంది రాజస్థానీ ల వద్దే కొనేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇక వీరు



అమ్మే పరికరాలు కానీ వస్తువులు ఇక్కడ దొరకవు, అంతా చైనా నుంచి, డిల్లి సరకును దిగుమతి చేసుకుని ఇక్కడి వారిని మోసం చేస్తుంటారు. ఇక రాజస్థానీ వ్యాపారులు అంతా జీరో దందా నే మెయింటేన్ చేస్తారు. విరి వద్ద కొనే ఎటువంటి వస్తువుకు జీఎస్టి తో కూడిన బిల్లులు ఇవ్వరు. ఒక వేల మీరు అడిగినా మావద్ద లేదనే సమాధానం చెప్తారు. వారు చేసే వ్యాపారాల లొసుగులను కప్పి పుచ్చుకునేందుకు స్థానికంగా ఉండే నిరుద్యోగులకు షాపులో పని కల్పించే అవకాశం ఉండదు. వీరు వారి స్వస్థలం నుంచే పనివారిని తెచ్చుకుని వ్యాపారాలు చేస్తారు. ఇక వీరు ఇక్కడ సంపాదించిన సంపదను ఇక్కడ ఖర్చు చేయరు అంతా పెట్టుబడులు రాజస్థాన్ లోనే పెడ్తారు. వీరు చేసే జీరో దందా వల్ల రాష్ట్ర ఖజానాకు గండి గట్టిగానే పడుతోందని పలువురు వ్యాపారవేత్తలు పేర్కొంటున్నారు. ఇక విరు చేసే జీరో దందా ను అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీనితో ఏళ్ల తరబడి ఇక్కడే పుట్టి ఇక్కడే వ్యాపారాలు చేసుకుని కుటుంభాలను పోషించుకుని జీవనం కొనసాగిస్తున్న చిన్నా, పెద్దా లోకల్ వ్యాపారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని పలువురు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టిన అధికారులు..

**అక్షరం న్యూస్ కథనానికి స్పందన..**
**మిట్టపల్లి, రంగం బంజరు వరకు రోడ్డు పరిస్థితి ప్రమాదకరం...**


జారిపోతున్న రోడ్డు...
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు...
- మిట్టపల్లి, రంగం బంజరు వరకు రోడ్డు పరిస్థితి ప్రమాదకరం..


జారిపోతున్న రోడ్డు..
- ప్రాణాలు పోతున్నపట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు...
- గాయాలు పాలై హాస్పిటల్ కి పరిమితం అవుతున్న వాహనదారులు...
- మిట్టపల్లి, రంగం బంజరు వరకు రోడ్డు పరిస్థితి ప్రమాదకరం

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం మిట్టపల్లి నుండి రంగం బంజరు వరకు రోడ్డు కరిగిపోయి పిడతలుగా ఏర్పడి ప్రమాదకరంగా మారింది. .ఇలా రోడ్డు జారీ పిడతలగా ఏర్పడడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రంగం బంజరు వద్ద రోడ్డు పై ఏర్పడ్డ జారుడు పెచ్చులు వల్ల ఓ విద్యార్థికి గాయాలైనవి అక్కడున్న స్థానికులు అటు వైపు వస్తున్న వాహనంపై ఆ చిన్నారిని తరలించారు. ఇలా





రోజుకో ప్రమాదం ఈ రోడ్డుపై జరుగుతుంది ఆర్ అండ్ బి అధికారులు జోక్యం చేసుకొని రోడ్డుపై తారు జారి ఏర్పడుతున్న లాంటి రోడ్డుపై ఉన్న దిబ్బలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ వార్తను అక్షరం న్యూస్ లో మే నెల 24వ తేదీన ప్రచురించిన విషయం విధితమే. ఈ వార్తకు స్పందించిన అధికారులు ఆ రహదారికి మరమ్మత్తులు చేపట్టారు. పెచ్చులను తొలగించి చదును చేసి ప్రధాన రహదారి సమానంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టారు. దీంతో మిట్టపల్లి గ్రామం నుండి కల్లూరు వరకు వెళ్లే ప్రధాన రహదారి సదును చేసి శుభ్రం చేశారు. అక్షర న్యూస్ వార్తకు స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు తగు చర్యలు తీసుకున్నారు అదేవిధంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దృష్టికి వెళ్లడంతో వారి ఆదేశాల మేరకు అధికారులు రోడ్లకు మరమ్మత్తులు చేపట్టారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్షరం న్యూస్ లో ఈ వార్త ప్రచురణ పట్ల పలువురు నాయకులు, స్థానిక ప్రజలు మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా జర్నలిస్ట్ లకు రక్షణ ఏది?

**ఇందిరమ్మ రాజ్యం లో మహిళలకు చిన్న చూపు**
**బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్**



**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 25( అక్షరం న్యూస్ )**

బీఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్ భక్తు విజయ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చెయ్యడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహిళా జర్నలిస్ట్ లకే రక్షణ లేకపోతే ఎలా అని హెద్దేవా చేసారు. మీడియా కవరేజ్ లో భాగంగా ఇద్దరు మహిళా జర్నలిస్ట్ లు కొండారెడ్డి పల్లె లో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళ్ళితే కాంగ్రెస్ నాయకులు దాడి చెయ్యటమేమిటని ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా అసభ్యంగా ప్రవర్తించి, వాళ్లకు అవమానం చేయటం హేమమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కి చిత్త శుద్ధి ఉంటే వంద శాతం రుణమాఫీ చేస్తే ఎందుకు భయం అని అన్నారు. మహిళా జర్నలిస్ట్ లపై దాడి చేసిన గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేసారు.

**ప్రతిభా పాటవాలు, నైపుణ్యాలు వెలికి తీసి**

# తోడ్పాటు అందించడానికే క్రీడలు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.18/ అక్షరం న్యూస్**

జిల్లాలోని వివిధ క్రీడలలో పాల్గొంటున్న యువ క్రీడాకారుల ప్రతిభా పాటవాలు, నైపుణ్యాలు వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికే ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న మేజర్ ధ్యాన్చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడాకారుడిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఏ క్రీడలలో అయితే పాల్గొంటారో తప్పనిసరిగా మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని పథకాలు సాధించాలని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని ,మీరు అనుకున్న లక్ష్యం సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడలలో గెలుపు ,ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, తప్పనిసరిగా గెలవడానికి యువకులు ప్రయత్నించాలని అన్నారు. ఆర్చరీ అథ్లెటిక్స్ లలో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్ లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు సూచనలు ఇచ్చి తప్పనిసరిగా ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాలలో పిల్లలందరూ మొదటి స్థానంలో గెలుపొందడానికి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ క్రీడాకారులను గుర్తించి అథ్లెటిక్స్ లో 50 మంది, ఆర్చరీ లో 40 మంది క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 29న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు బహుమతులు అందించడం జరుగుతుందని, యువకులలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ కళ్యాణ్, అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ ,హాకీ కోచ్ ఇమామ్, టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి, హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ జిల్లాలోని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వదినపై మరిది దాడి కేసు నమోదు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు25(అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో ఓ మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సైరా%శీ%మ్మోహన్ తెలిపారు.వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన సుతారి రామవ్వ,(55) భర్త రాజయ్యకు శుక్రవారం రాత్రి తన ఇంట్లో గొడవ పెట్టుకోగా పక్క ఇంటిలో ఉన్న తన మరిది ఈ విషయంలో అనవసరంగా జోక్యం చేసుకొని గొడవ ఎందుకు పెట్టుకుంటున్నారని పత కక్షతో వదిన రామవ్వ తన కూతురు మమత పై దాడి చేయగా బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## పేకాట ఆడుతున్న 21 మంది రియాల్టర్ల అరెస్ట్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :**

నార్సింగిలో అక్రమంగా పేకాట ఆడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులను మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం చేవెళ్లకు చెందిన 21 మంది వ్యాపారులు నార్సింగిలోని పుప్పాలగూడ కంట్రీఫామ్ అపార్ట్మెంట్లోని ఓ ప్లాట్లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయంగా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు 21 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1.5 లక్షల నగదు, 21 మొబైల్ ఫోన్లు, ఆరు కార్లు సీజ్ చేశారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో ఉదయం 10.30 గంటలకు పాల్వంచ ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో కౌన్సిలర్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 02.45 గంటలకు ఖమ్మం నగరంలోని అల్లీపురం కొత్తగూడెంలో శీతల రామసంగం కుటుంబాన్ని, సహకారనగర్ లో కిలారు రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో గీత కార్మికులకు కాటమయ్యరక్ష కిట్ల పంపిణీ చేస్తారన్నారు. అనంతరం రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు. పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను , అభిమానులను కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ 1981-84 బి.ఎ(ఎహెచ్ఈపి) బ్యాచ్ ఆత్మీయ విందు..**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్)**

ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల 1981-84 బి.ఎ(హెచ్ఈపి) గ్రూప్ కు చెందిన పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాల తర్వాత వారి కలయిక ఆటపాటలతో, ఆత్మీయ విందుతో ఆదివారం ఖమ్మంలోని సూర్యతేజ రెస్టారెంట్ వేదికగా కొనసాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి జి.హరినాథ్, జమీల్ ఖాన్, రౌతు రవి, షేక్ బాబు, కలిసెట్టి నరసయ్య, శ్రీహరి, సుదర్శన్ లు బాధ్యులుగా వ్యవహరించి అందరినీ క్రోడీకరించి ఒక దగ్గరకు చేర్చటం ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రతి సంవత్సరం

ఆగస్టు నెలలో కలవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఇంట పంక్షన్ కార్యక్రమాలను పంచుకోవాలని కోరారు. 'ఐ' డొనేషన్, 'బాడీ' డొనేషన్ లాంటి సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని అందరూ అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొనటం గమనార్హం.

## బదిలీల పై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం

**-బదిలీ పై వెళ్లిన గ్రామ కార్యదర్శి మహాతీబ్, ఏఈవో ప్రసన్న కుమార్, ఏఎన్.ఎమ్ లక్ష్మి లను సన్మానించిన నాయకులు, గ్రామ ప్రజలు**



**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 25 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలు గా పనిచేసి వృత్తి రీత్యా వేరోక చోటుకి బదిలీ పై వెల్లిన గ్రామ కార్యదర్శి మహితాబ్, అగ్రికల్చర్, ఏఈవో ప్రసన్న కమార్, ఏఎన్.ఎమ్ లక్ష్మీ ల సేవలను గుర్తించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు కర్రె శ్రీనివాస్, చిలుక లింగయ్య ,మాజీ ఎంపీటీసీ సభ్యులు ముద్దసాని రంగన్న, మాజీ ఉప సర్పంచ్ చిరంజీవి, మాజీ వార్డ్ సభ్యులు దొంతిసారపు సంపత్, నెరుమట్ల మొహన్, తాటికొండ రవి, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ పీఓ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.18/ అక్షరం న్యూస్**

ఆదివాసి గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న అధికారులకు, వివిధ శాఖల ఉద్యోగులకు, గిరిజన విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులకు, సిబ్బందికి, గిరిజన గ్రామాలలో నివసిస్తున్న కుటుంబాలకు, శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణుడు పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకను అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకుంటారని, హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమని, శ్రీకృష్ణుడు జన్మ దినంను శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకుల అష్టమి అని పిలుస్తారని, కృష్ణాష్టమి ప్రతి ఒక్కరు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం, కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారని అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తారని, అందుకే ఆయనను ప్రజలంతా తమ దైవంగా కొలుస్తారని, ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే వారిని చిన్న కృష్ణుడితో పోలుస్తారని, బాగా అల్లరి చేసే పిల్లలను చిన్ని కృష్ణుడు, అల్లరి కృష్ణుడు అని కొలుస్తారని, ఈ పండుగ ముఖ్యంగా చిన్నపిల్లల దేనని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో చిన్నపిల్లలను శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాధారణలతో తయారుచేసి ఊరంతా కలిసి సందడిగా ఉట్టి కొట్టి ఆనందంగా పండుగ జరుపుకుంటారని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శు భాకాంక్షలు తెలుపు తున్నట్లు ఆయన అన్నారు.

# నూటికి నూరుశాతం కుల జనగణన చేస్తాం

### బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

తరతరాలుగా సమాజ హితం కోసం శ్రమ చేస్తున్న సమాజానికి న్యాయం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బి.సి కుల జనగణన జరిపి తద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చేస్తామని అన్నారు. హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఒబిసి న్యాయవాదుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటా కోసం పోరాటం తప్పు కాదని, నిరంతరం అన్యాయంపై వాదించే ఒబిసి న్యాయవాదులు బి.సి లకు అన్యాయం జరుగుతుంటే ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని అన్నారు. ఎన్నో పోరాటాలు, కమీషన్ల రిపోర్టుల ఫలితంగా బలహీన వర్గాలకు మేలు చేసే చట్టాలు వచ్చాయని, బి.సి లకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించబడినా క్రిమీలేయర్ విధానం, 50 శాతం సీలింగ్ పేరుతో అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. విజ్ఞానం కలిగిన న్యాయవాదులు బి.సి సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే సమస్యల పరిష్కారం కోసం నేను ముందుంటానని అన్నారు. బి.సి హక్కుల కోసం పోరాటం చేసే న్యాయవాదుల సంఘానికి మొదట్లో కష్టాలు ఉంటాయని, కష్టాలను భరించి బి.సి సమస్యల పరిష్కారంలో ముందు నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి కమీషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం 1951 నుండి దేశంలోని ఎస్సి, ఎస్టీ ల జనగణన చేస్తూ ఆ వర్గాలకు కొంత మేలు చేస్తున్నప్పటికీ బి.సి లను మాత్రం అన్ని రంగాల్లో అణచివేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ ప్రకారం ఒకే ఓటు ఒకే విలువ ఉన్నపుడు బి.సి కుల జనగణన ఎందుకు చేయడం లేదని అన్నారు. కాకా కలేల్కర్ కమీషన్, బి.పి మండల్ కమీషన్ లు జనగణన చేయాలని సూచించినా పాలకులు ఉద్దేశపూర్వకంగా కుల జనగణన జరపకుండా బి.సి ల వాటా ఆధిపత్య వర్గాల వారు అనుభవిస్తున్నారని అన్నారు. రాజ్యాధికారం కొంతమందికి గుత్యాధిపత్యంగా ఉంటే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని, సకల సామాజిక రంగాల్లో బి.సి వాటా కోసం సమరం చేయాలని, న్యాయపరమైన చిక్కులు పరిష్కరించడంలో బి.సి న్యాయవాదులు మరింత కష్టపడాలని అన్నారు. బి.సి ల స్థితిగతులను మార్చే కుల జనగణన సాధన కోసం స్వాతంత్ర పోరాటం లాగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

కర్ణాటకకు చెందిన సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్ మాట్లాడుతూ రాజ్యాంగ రచనా సమయంలోనే న్యాయ వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం వాటా ఉండాలని మాట్లాడాడని, నేటికీ ఆ జుడీషియరీ లో బలహీన వర్గాలకు వాటా లేకపోవడం బాధాకరమని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 27 శాతం వాటా కల్పించినప్పటికి ప్రతిబగలవారు లేరని భర్తీలో అన్యాయం చేస్తున్నారని, జుడీషియరీ, చట్టసభల్లో వాటా ఇవ్వడం లేదని అన్నారు. ఆధిపత్య వర్గాలతో పోల్చితే అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వారే ప్రజలకు ఎక్కువ న్యాయం చేయగలుగుతారని అందుకు భిన్నంగా ఉన్నత న్యాయ వ్యవస్థలో కొలీజియం విధానం ద్వారా ఆధిపత్య కులాలతో నింపుతున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం ముందునుండి నేటి వరకు ఉన్నత విద్యా సంస్థల్లో ఇంగ్లీషు తెలిసిన సంపన్నులు చదువుకొని ఉన్నత న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తులుగా నియమించబడుతున్నారని, ప్రమోషన్లలో ఆధిపత్య వర్గాలకు పైనున్న వారు మద్దతు చేస్తూ దళిత బహుజనులను అణచివేస్తున్నారని అన్నారు. బి.సి సమస్యలపై బి.సి న్యాయవాదులు ఐక్యంగా సమరం చేయడం ద్వారానే సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూనే కు చెందిన న్యాయవాది వాసంతి నల్వాడ మహిళా బిల్లులో బి.సి వాటా పై మాట్లాడారు. రెండు వేల సంవత్సరాల ముందు నుండి మనుధర్మ శాస్త్రం ద్వారా మహిళలకు విద్య లేకుండా చేసి నోరు లేని పశువులలాగా చేసి అణచి వేశారని, నేడు మహిళా రాజకీయాల్లో అవకాశాలు లేకుండా చేస్తుందని అన్నారు. మహిళల సామాన్య హక్కుల కోసం పోరాడుతూనే మహిళా న్యాయవాదులు రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటం చేయాలని అన్నారు. ఇంటా, బయటా, న్యాయ వ్యవస్థలో మహిళలకు అవకాశాలు కల్పించిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ బి.సి లను అణచివేస్తున్న పాలకుల కుటిల రాజకీయాలను అర్థం చేసుకొని ఉద్యమించాలని, స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి బి.సి లకు జరుగుతున్న అన్యాయాలపై బి.సి న్యాయవాదులు పోరాటం చేయాలని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేసిన అంబేద్కర్, పెరియార్, రామ్ మనోహర్ లోహియా ల ఉద్యమాలను పరిశీలించి నేటికీ ఉపయోగపడే ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. బి.సి లు ఇంతవరకు రాజకీయ పార్టీలకు పావులుగా వాడుకోబడ్డారని, ఇక ముందు అలా జరగకుండా చూడాలని, ఆ దిశగా జరిగే ప్రక్రియలో బి.సి సమాజం నుండి ఎదిగిన వారు ప్రధానంగా న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ బి.సి ల దుస్థితికి ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి లదేనని అన్నారు. ఎన్నికల ఎజెండాలో కుల జనగణన చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన విధంగా కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బి.సి హక్కుల ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లి రాజ్యాధికారం సాధించాలని అన్నారు.

తీర్మానాలు

ఒబిసి న్యాయవాదుల సదస్సు ముఖ్యమైన తీర్మానాలు చేసింది. కామారెడ్డి డిక్లరేషన్, మండల్ కమీషన్ నివేదికను అమలు పరచాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ సహకారం అందించాలని, మహిళా బిల్లులో బి.సి కోటా ఇవ్వాలని, న్యాయవాదులపై దాడులను అరికట్టే చట్టం, బి.సి భవన్ నిర్మాణం, డిల్లిలో తెలంగాణ న్యాయవాదులకు విశ్రాంతి భవనం, హైదరాబాద్ లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, కొత్త చట్టాలను పునఃసమీక్షించాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ హై కోర్టు న్యాయవాది జస్టిస్ సూరేపల్లి నంద, తెలంగాణ ప్రభుత్వ మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్ ప్రసాద్, మధ్యప్రదేశ్ సీనియర్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ షా, బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్, బి.శంకర్, రాపోలు భాస్కర్, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, కాంగ్రెస్ లీగల్ సెల్ పొన్నం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం దేవారాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్ జె సాంసన్, ఉపాధ్యక్షులు పూస మల్లేష్, సదస్సు ఆర్గనైజర్లు న్యాయవాదులు సాయిని నరేందర్, సామ హేమలత, ఐల కొమరయ్య, తుల రాజేందర్, ఆకుల అర్జున్, ఎం సుమలత, టి లక్ష్మిదేవి, చెక్కిల్ల మహేష్, శ్రీకాంత్ చిందం, గోడ వెంకటేశ్వర్లు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన న్యాయవాదులు లడే రమేష్, చంద్ర ఋషి, భుజంగరావు, హస్సేన్, పులి సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, కూనూరు రంజిత్ గౌడ్, సుందర్ రామ్, సుమిత్ర, రూప, దయాల సుధాకర్, సాజిత్ పాషా, విజేందర్, శ్యామ్, జూకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో డ్రగ్స్ కలకలం

హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. ఈక్రమంలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ కిలాడీ లేడీ తంబా ఫిడెల్మా నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ, 25 గ్రాముల కొ-కై-న్‌ను సీజ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు నైజీరియన్ కిలాడీ లేడీని అరెస్ట్ చేయగా, మరో నలుగురు పరారీలో ఉన్నారని పోలీసులు వివరించారు.

నైజీరియన్ మహిళ నలుగురు సభ్యులతో ముఘా ఏర్పాటు చేసుకుని బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో నైజీరియన్ మహిళ భర్తతో పాటు మరో ముగ్గురు నగరంలోని ప్రముఖులకు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

గత కొంత కాలంగా నగరంలోని రాజేందర్‌నగర్, సన్‌సిటీ కేంద్రంగా డ్రగ్స్ దందా కొనసాగుతోందని, నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నైజీరియాకు చెందిన తంబా ఫిడెల్మాను అరెస్ట్ జైల్‌కు తరలించారు.

ఈ కేసులో ప్రధాన నిందితురాలు తంబా ఫిడెల్మా తన ముఠా సభ్యులతో ఎవరెవరికి డ్రగ్స్ విక్రయించిందన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. కాగా వినియోగదారులలో ప్రముఖులు ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం.

# గనుల సమీపంలో బెల్ట్ షాపులు బంద్ చేయించండి

### ఏరియా ఎస్‌ఓ టు జిఎండి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

మణుగూరు గనుల సమీపంలో బెల్ట్ షాపులు కార్మికులను రా రమ్మని ఆకర్షిస్తున్నాయని తద్వారా ప్రమాదాలకు కారణ భూతం అవుతున్నాయని తక్షణమే బెల్ట్ షాపులు బంద్ చేయించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు సింగరేణి మణుగూరు ఏరియా ఎస్‌ఓ టు జిఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసినట్లు బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా మైన్స్ కు దగ్గర్లో వైన్స్ అనగా అనేక బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. మూడు పుల్లులు ఆరు హోపూలుగా వర్ధిల్లుతున్నాయని అట్టి బెల్ట్ షాపులకు ఎలాంటి అనుమతులు లేవని సమాచార హక్కు చట్టం ద్వారా తను అడిగిన జవాబుగా ఎక్సైజ్ విభాగం అధికారులు రాతపూర్వకంగా తెలిపారన్నారు. ఇది ఇలా ఉండగా ఈ బెల్ట్ షాపులు గనులకు దగ్గరలో ఉండటంతో పలురు కార్మికులు మద్యానికి బానిసలు అవుతున్నారు. మరి కొంతమంది ప్రమాదాలకు కూడా గురికావడం లేదా కారణం అవుతున్నారు. అందుకు ఇటీవల సంచలనం సృష్టించిన కూనవరం లో ఆటోను ఢీకొన్న ప్రమాదంలో పలువురు తీవ్ర గాయాలు కావటం మరియు రెండు రోజుల క్రితం కూనవరం గేటు వద్ద వోల్వో డ్రైవర్ ను కారు ఢీకొన్న సంఘటనలో సెక్యూరిటీ గార్డ్ మద్యం మొత్తం డ్రైవింగ్ చేయటం లాంటి సంఘటనలో దేహశుద్ధి ,"మద్యం మత్తులో సింగరేణి కార్మికులు ప్రమాదాలు"కొంతమంది చేస్తున్న ఇలాంటి సంఘటనల మూలంగా సింగరేణి ఉద్యోగులందరికీ చెడ్డ పేరు వస్తున్నదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మద్యానికి బానిసలైన కార్మికులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రమాదాలకు కారణం అవుతున్న మల్లారం గేటు వద్ద నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు అనధికారికంగా నడుస్తున్న బెల్ట్ షాపులను బంద్ పెట్టే విధంగా ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు కర్నె బాబురావు తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు బాబురావు తెలిపారు.ఎస్‌ఓ టు జిఎం కూడా సానుకూలంగా స్పందించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**వరంగల్ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, వర్ధన్నపేట మండలం ఇల్లంద కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు.ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల్లోని పిల్లలకు మౌలిక వసతులు, బోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని పిల్లలతో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పలు సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటుభోజనం మెనూప్రకారంగా పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఇళ్లంద కెజిబివి లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు.బోజన తయారు గది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారుపాఠశాల పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు...సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు...

**బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ... దేశం కోసం పనిచేసే పార్టీ**
**సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన పార్టీలు**
**నాటి బి ఆర్ ఎస్ బంగారు తెలంగాణ.. నేటి కాంగ్రెస్ ప్రజాపాలన అట్టర్ ఫ్లాప్**
**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జోన్ ఇన్చార్జి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**




**కరీంనగర్ ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు లభించిందని, గతంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి ఆ ఖ్యాతి ఉండేదని ,2014 తర్వాత దాన్ని వెనక్కి నెట్టిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ జోన్ ఇన్చార్జి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం కరీంనగర్లో బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో తదనంతరం రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యాశాల ప్రోగ్రాం సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించడానికి ప్రధాన కారణం క్యాడరేనని, బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ అని , వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు.2014 లో పార్టీలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జరిగిందని, పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు.పార్టీ కొత్త సభ్యత్వ నమోదు లో పార్టీ నేషనల్ చీఫ్ మొదలుకొని పోలింగ్ బూత్ స్థాయి వరకు ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యులంతా పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుంటారన్నారు. అలాగే సన్నాక సమావేశాలు, వర్క్ షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు తో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని , ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కోసం తగిన కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై, పదేళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ లు ప్రజల విశ్వాసాన్నికోల్పోయాయన్నారు. గత బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు. నాటి టిఆర్ఎస్ బంగారు తెలంగాణ .. నేటి కాంగ్రెస్ ప్రజా పాలన అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. నాటి బీఆర్ఎస్ కుటుంబ స్వార్థం పాకులాడిందన్నారు. కాంగ్రెస్ అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను, రైతులను తీవ్రంగా మోసం మోసం చేసిందన్నారు. ప్రజల దృష్టిలో ఈ రెండు పార్టీల పట్ల బోగస్ , మోసం అనే భావన ఏర్పడిందన్నారు. అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ,దేశంలోనే కాదు తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావాలని బలంగా ఆకాంక్షిస్తూ న్నారని తెలిపారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం బలంగా పెరిగిందన్నారు. ఎన్నికలు ఏవైనా బూత్ స్థాయిలో విజయం సాధించాలంటే సభ్యత్వం కీలకమన్నారు. అందుకోసమే జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు ,మాజీ మేయర్ డి శంకర్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ తదితరులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా సభ్యత్వానికి



సంబంధించిన పలు విషయాలపై బిజెపి శ్రేణులకు మార్గ నిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కొరటాల శివరామయ్య ,ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుగ్గిల్లపు రమేశ్ సీనియర్ నాయకులు బాస సత్య నారాయణ,మాజీ మేయర్ డి శంకర్ వాసాల రమేశ్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ,బత్తుల లక్ష్మి నారాయణ ,మాడ వెంకట్ రెడ్డి, కరీం నగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, సభ్యత్వ నమోదు కో కన్వీనర్స్ జాడీ బాల్ రెడ్డి , గుర్రాల నిర్మలా దేవీ ,నరసింహ రాజు, బిజేపిజిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, కళ్లెం వాసుదేవా రెడ్డి ,ఎర్రవెల్లి సంపత్ రావు ,కన్న కృష్ణా ,రంగు భాస్కరాచారి ,కార్పొరేటర్లు బండా సుమ ,చొప్పరి జయశ్రీ ,కొలగాని శ్రీనివాస్ ,పవన్, శ్రీనివాస్, బిజేపి జిల్లా పదాధికారులు,అసెంబ్లీ కన్వీనర్ లు, రాష్ట్ర కాన్సిల్ సభ్యులు ,మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు , సభ్యత్వ మండల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి మత్తులో యువకులు...

### ఐదుగురిని అదుపులోకి తీసుకున్న కూకట్ పల్లి పోలీసులు..
### గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్న నిందితులు

**హైదరాబాద్, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

కూకట్ పల్లిలో గంజాయి విక్రయించడమే కాకుండా సేవిస్తున్న ఐదుగురు యువకులను శనివారం అరెస్టు చేశారు కూకట్ పల్లి పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి లోని మెరీనా స్కైస్ లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి సేవిస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు దీనిలో భాగంగా సాయి చరణ్ రెడ్డి(26), జగదీష్(23), సాయి కిరణ్ రెడ్డి(27), మాల కొండయ్య (24), షేక్ హర్షద్ (23) నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు కేజీకి పైగా గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిలోసాయి చరణ్ రెడ్డి, జగదీష్, సాయి కిరణ్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు వీరు హైదరాబాదులో వివిధ ప్రాంతాలలో ఉంటూ గంజాయిని సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. నిందితుల పైన కేసు నమోదు చేసి గంజాయిని సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నామని కూకట్ పల్లి పోలీసులు వెల్లడించారు.



# రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు సీతారామ నీళ్లు మళ్లించేందు కృషి

### పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్ర జెండానే భరోసా

### కొత్తగూడెం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం కొత్తగూడెం ఎమ్మెల్యే :కూనంనేని సాంబశివరావు

### ఉమ్మడి పెనగడప పంచాయతీ నుంచి 120 కుటుంబాలు సిపిఐలో చేరిక



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఆగస్టు.25/ అక్షరం న్యూస్ :** కార్మికులకు, కర్షకులకు, పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. చుంచుపల్లి మండలం, ఉమ్మడి పెనగడప గ్రామపంచాయతి పరిధిలోని పెనగడప గ్రామంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా మన్నెం వెంకన్నా, పఠాన్ ఖాసీం ఖాన్, అలీం, తాజుద్దీన్, రహీం జానీ, కుంచం శ్రీనివాస్, ఆదిమూలం శ్రీను, కుంచం మల్లయ్య, గోపాల్, బరగడి నాగరాజు, బరగడి సాగర్, ఓడపల్లి ధర్మయ్య, కృష్ణవేణి, గొగ్గెల వీరభద్రం, పూనెం నాగరాజు, తగరపు రవి, బి రవి, నవీన్, శ్రీనివాస్, మన్నెం భాస్కర్, రఘు తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 120 కుటుంబాలు కూనంనేని, సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ గడిచిన ఎనిమిది నెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రజల మౌలిక అవసరాలైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే గెలుపుఫలాలు ప్రజల దరిచేర్చామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించానని, సీతారామ ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి మళ్లించేందుకు ప్రతుత్వంపై వత్తిడి తెస్తున్నానని, త్వరలో నియోజకవర్గ రైతాంగానికి నీటి సమస్య తీరనుందన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ విస్తరణకు కృషిచేయాలని సూచించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, బొర్ర కేశవరావు, నాయకులు తోట రాజు, నీడాల సుధాకర్, మన్నే భద్దరరావు, కట్టా పుల్లయ్య, కట్టా ఉదయ్, రామకృష్ణ, రాజు, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో బీసీ జెండా ఎగరవేయాలి

### ఓటు హక్కు ద్వారా మన తలరాతలను మార్చుకోవాలి -ఘనంగా కోలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 25 అక్షరం న్యూస్**

రానున్న రోజుల్లో మన తలరాతని మనమే మార్చుకునే విధంగా తీర్చిదిద్దుకోవాలని దానిని ఓటు హక్కు ద్వారా మనమే స్థాపించుకోవాలని పెద్దపల్లిలో బీసీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు పెద్దపల్లి పట్టణ 18వ వార్డ్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, ఆదివారం రోజున శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో రక్త నిల్వ కేంద్రంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం చేపట్టారు బొంపల్లి కి చెందిన వార్డు మెంబర్ ముత్యాలసాగర్ బ్లడ్ డొనేషన్ చేసి కొలిపాక శ్రీనివాస్ మీద అభిమానాన్ని చాటుకున్నారు వారితోపాటు మరి కొంతమంది అభిమానులు వారి సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు అనంతరం జెండా చౌరస్తాలో అభిమానులు యువకుల మధ్య భారీ కేకను కట్ చేసి బాణసంచా పేలవడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా తరలివచ్చిన అభిమానులకు సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో పెద్దపల్లి లో బీసీ జెండా ఎగురవేయాలని అందుకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వారంతా ఏకమై ఒకే తాటిపై నడవాలని మన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని పెద్దపల్లి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు అనంతరం స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు వారికి బ్రెడ్ పండ్లు అందించడం జరిగింది పుట్టినరోజు వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొలిపాక రాము నేతెట్ల వెంకటేష్ రాజు సాగర్ సంతు సది ధర్మయ్య తిరుపతి శంకర్ దేవి నక్క రమేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కళా రత్న అవార్డు అందుకున్న కనకం రమణయ్య.

**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లో తెలంగాణ ప్రభుత్వము భాషా సాంస్కృతిక శాఖ మరియు కళా రవళి కల్చరల్ అసోసియేషన్ హుజురాబాద్ వారు వారి 24వ వార్షికోత్సవము సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి కళోత్సవాలను స్థానిక శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు . ఈ యొక్క ఉత్సవాలలో తెలంగాణ ప్రాంతం నుండి కళా రంగంలో నిష్ణాతులైనటువంటి 30 మంది కళాకారులను తెలంగాణ కళా రత్న 20 24 అవార్డులతో ఘనంగా సన్మానించారు.. ఈ ఉత్సవాలలో గోదావరిఖని కి చెందిన జాతీయ స్థాయి జానపద గాయకులు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు జీడీకే ఓసిపి త్రీ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న కనకం రమణయ్య ను తెలంగాణ కళా రత్న అవార్డుతో కార్యక్రమ ముఖ్య అతిథి శంకరపట్నం సబ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి రవి గారు సంస్థ అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు గారు ప్రధాన కార్యదర్శి కన్నా దొరై రాజుగారు సీనియర్ కళాకారులు పంజాల రామ్ నారాయణ గౌడ్ గారు అలివేలి సమ్మి రెడ్డి గారు మొదలగువారు కనకం రమణయ్య ను తెలంగాణ కళా రత్న పురస్కారుతో ఘనంగా సన్మానించినారు.తనను అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను కళా రవళి కల్చరల్ అసోసియేషన్ కమిటీకి రమణయ్య ధన్యవాదాలు తెలిపారు.కనకం రమణయ్య అవార్డు అందుకున్న సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలోని కవులు కళాకారులు కళాభిమానులతో పాటు సింగరేణి అధికారులు ఉద్యోగులు రమణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీపీసీ రామగుండం ఐదు టస్కర్ జాతీయ అవార్డులను కైవసం




**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం ఐదు ప్రతిష్టాత్మకమైన టస్కర్ జాతీయ అవార్డులు దక్కించుకున్నది. ఇండో కాంటినెంటల్ సంస్థ ఈ అవార్డులు ప్రకటించింది. వివిధ విభాగాల్లో ఎన్టిపిసి రామగుండం మూడు బంగారు పథకాలు రెండు కాంస్య పథకాలు సాధించింది.

బంగారు అవార్డులు: 1. గ్రామీణ క్రీడల ప్రమోషన్‌లో నైపుణ్యం 2. సోషల్ అవేర్‌నెస్ యాడ్ ఫిల్మ్ 3. హెచ్ ఆర్ – వైవిధ్యం –చేరిక

కాంస్య అవార్డులు: 1. పీపుల్–ఓరియెంటెడ్ ప్రాక్టీసెస్ – హెచ్‌ఆర్

2. సి ఎస్ ఆర్ – ఇన్నోవేషన్ ఈ అవార్డులను ఎన్‌టీపీసీ రామగుండం తరపున హెచ్‌ఆర్ సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ ప్రజ్ఞాన్ ప్రియదర్శిని, కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ రూపాలి రంజన్ సగర్వంగా అందుకున్నారు. ఆగస్ట్ 24 న కోజికోడ్‌లోని తాజ్ గేట్‌వేలో జరిగిన కార్యక్రమంలో పిడబ్ల్యుడి %ౖ% పర్యాటక శాఖ మంత్రి పిఎ మహమ్మద్ రియాస్ ఈ అవార్డులు అందించారు. రామగుండం ఎన్టీపీసీ అవార్డులు దక్కడం పట్ల ఉద్యోగులు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## 42 కిలోమీటర్ల మారథాన్ లో కమిషనరేట్ ఎస్ ఐ ప్రతిభ

### నిర్దేశిత గడువులో పూర్తి




**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ రన్నర్ ఆద్వర్యం లో నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యం తో ఆదివారం హైదరాబాద్ లోనిర్వహించిన మారథాన్ లో రామగుండం కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రవిప్రసాద్ నిర్దేశిత సమయం లో పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు.దేశం లో ని అత్యంత ప్రతిష్టం గా బావించే ఈ మారథాన్ హైద్రాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభించి గచ్చిబౌలి స్టేడియం (42 కిలో మీటర్లు) అరున్నర గంటల్లో పూర్తి చేయాల్సి ఉంది.ఐతే రవిప్రసాద్ కేవలం 5 గంటల్లో పూర్తి చేసి మెడల్ సాధించియువతకు స్ఫూర్తి గా నిలిచారు.మొత్తం ప్రపంచవ్యాప్తం గా 1625 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. గతం లో ప్రతిష్టాత్మకమైనా బొంబాయి హాఫ్ మారథాన్ పాల్గొని విజయవంతం గా పూర్తి చేశారు.మారథాన్ లో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ రవిప్రసాద్ .యువత కు స్ఫూర్తి నిలిపేందుకే ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

## రుణమాఫీ పేరిట కాంగ్రెస్ బి ఆర్ఎస్ డ్రామాలు



### బిజెపి బెజ్జంకి మండలం సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్

**బెజ్జంకి/సిద్దిపేట, ఆగస్టు 25(అక్షరం న్యూస్)**

రుణమాఫీ విషయంలో బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని బిజెపి బెజ్జంకి మండలం సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ అన్నారు. బెజ్జంకిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటే రుణమాఫీ పూర్తిగా చేయలేదని బిఆర్ఎస్ ఆందోళన చేస్తుందని ఈ రెండు పార్టీలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు రుణమాఫీ అందరికీ చేస్తామని చెప్పి సగం మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు గ్రామాల్లో పట్టణాలలో పరిశుద్యం ప్రబలుతుంటే పట్టించుకునే వారే లేదన్నారు ఇప్పటికైనా రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ప్రశాంత్ డిమాండ్ చేశారు.

## టి.పి,టిఎఫ్ మండల అధ్యక్షులుగా బాల్నే నాగభూషణం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 25 :**





టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా బాల్నే నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివార%శీ% మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆ సంఘం సర్వసభ్యసమావేశం జరిగింది, అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, ఎన్నిక అధికారి కుర్రముల యాదగిరి వ్యవహరించగా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గా జి.లచ్చిరాం,ఉపాధ్యక్షులుగా రాంమోహన్,వెంకట్రజయ్య, టి. సారయ్యలను ఎన్నుకోగా, మహిళా ఉపాధ్యక్షురాలు గా కవిత, గౌరవ సలహాదారులుగా ఉపేందర్, రాజా హనుమంత రెడ్డి, పి, శోభన్ బాబు ఎన్నుకున్నారు, సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు నాగభూషణం మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు, తనపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సదా రైతులకు అందుబాటులో ఉంటా నూతన ఏవో భాస్కర్

**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 25(అక్షరం న్యూస్)**



ఓదెల మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన. బి భాస్కర్ నూతనంగా వచ్చిన ఏవో కు పలువురు ఏ ఈ ఓ లు పూల గుచ్ఛ అందించి నా అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టిన ఏవో బి భాస్కర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ తప్పకుండా అన్నదాతలకు అండగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు రైతులకు తెలియజేస్తున్న అదేవిధంగా వరి పంట సాగులో మెలకువలు అదే విధంగా సస్యరక్షణ మరియు ప్రతి రైతుకు అందుబాటులో ఉండి వారికున్న సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ వెన్నంటే ఉంటూ మా సేవలను అందిస్తామని రైతులకు సేవ చేయడంలో కృతనిచ్చేయంతోటి ఉన్నామని ప్రతి ఒక్కరు నిర్భయంగా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని దానిపై వెంటనే స్పందిస్తూ వాటిని పరిష్కరిస్తామని నూతన ఏవో భాస్కర్ పేర్కొన్నారు.

## రాములోరిని కుటుంబ సమేతంగా

### దర్శించుకున్న గుమ్మా రోశయ్య దంపతులు..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 25 (అక్షరంన్యూస్)**

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామిని వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య దంపతులు కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన సతీమణితో పాటు కుమారుడు, కోడలు, కూతుళ్లు మనవళ్లు, మనువరాల్లు అందరూ కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ కలిసి సీతారామస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే భద్రాచలం చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మా రోశయ్య మాట్లాడుతూ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారికి ఘన సన్మానం

**నాగర్ కర్నూల్/తెల్కపల్లి /ఆగష్టు 25(అక్షరం న్యూస్ )**



నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి వ్యవసాయ అధికారి సందీఫ్ రెడ్డి రెడ్డికి మండల ఫర్టిలైజర్ మరియు ఫెస్టిసైడ్స్ డీలర్స్ అసోషీయషన్ అద్వర్యంలో ఆదివారం మండల కేంద్రలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు.గత 7 సంవత్సరాలు గా మండల వ్యవసాయ విధులు నిర్వహించి ఇటివల బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల వ్యవసాయ అధికారిగా.వెళ్ళడం జరిగింది.సందీఫ్ రెడ్డి రైతులందరికి అందుబాటులో ఉంటు మంచి సేవలు అందించారని. మండలంలో ని ఫర్టీలేజర్ దుకాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతులకు వేలిమి రకం విత్తనాలను అందించడం లో ముఖ్యభూమిక పోషించారని అన్నారు.అదేవిదంగా మండలానికి నూతన వ్యవసాయ అధికారిగా వచ్చిన నర్మద కు కూడ ఘన స్వాగతం పలుకుతు సన్మానం చేశారు వీరితో పాటు బదిలీ అయిన ఏఇఓ లకు కూడ సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల డీలర్లు రమేష్ రెడ్డి. శశికుమార్ రెడ్డి.ఇరువెంటి సత్యనారాయణ.సాయిబాబు. ధర్మవర్దన్ రావు.బీరం బుచ్చిరెడ్డి. అయ్యప్పశేఖర్.బాస్కర్ రెడ్డి గోరెంట్ల శ్రీనువాసులు దేశమోని మహేష్.వెంకటేష్.పర్వతాలు.బాబుగౌడ్. వేనేపల్లిమధు. వేమారెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

# అన్నం పెడుతలేరు సార్ న్యాయం చేయండి..

## - పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వృద్ధురాలు..
## - న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎస్సై చేరాలు..



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 25 (అక్షరం న్యూస్ )**

నలుగురు కొడుకులు అన్నం పెడతలేరు న్యాయం చేయండి సారు అంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది ఓ వృద్ధురాలు, నవమాసాలు మోసి కని పెంచి పెద్దయ్యకా పెళ్ళిళ్ళు చేసి ప్రయోజకులను చేసిన కన్న తల్లికి పట్టెడు అన్నం పెట్టలేని కసాయి కొడుకుల పట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది వేముల నర్సవ్వ అనే వృద్దురాలు, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామానికి చెందిన నరసవ్వ అనే వృద్ధురాలికి నలుగురు కొడుకులు ఆమె వారిని పెద్ద చేసి ఇల్లు పెళ్లిళ్లు చేసి ఇల్లు కట్టించి ఆస్తి పంపకాలు అన్ని జరిపింది అయితే వృద్ధురాలు అయినా తనను ఏ కొడుకులు పట్టేడు అన్నం పెట్టడం లేదని తాను ఓ చిన్న గుడిసెలో తలదాచుకుంటున్నానని ఎలాగైనా తనకు న్యాయం చేయాలని ఎల్ఎండి ఎస్సై చేరాలు కు ఆ వృద్దురాలు ఫిర్యాదు చేసింది.విషయం తెలుసుకున్న ఎస్సై తన కొడుకులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చి నరసవ్వ ను ఇంటికి పంపించారు..%రి

# ఆపదలో ఆపద్బాంధవుడు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూ ర్ ఆదివారం పలు వివాహ రిసెప్షన్ లకు హాజరై గౌతమి నగర్ నుండి ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వైపు వెళ్తున్న సమయంలో టు వీలర్ వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు ప్రమాదవశాత్తు కింద పడిపోయి ఉండగా అది చూసి వెంటనే ఆగి వారికి ధైర్యాన్ని కల్పించి ఎమ్మెల్యే కి ఎస్కార్ట్ గా వచ్చిన పోలీసు వాహనంలో స్వయంగా తనే ఎక్కించి ఆసుపత్రికి పంపించారు. సంబంధిత డాక్టర్ తో ఫోన్లో మాట్లాడి పూర్తి బాధ్యత తీసుకొని అతని యువక్షేమాలు చూడాలని అతను బాగా అయ్యేంతవరకు ప్రత్యేకమైన చికిత్స అందించాలని చెప్పి మానవత్వం చాటుకున్నారు. అప్పటివరకు సహాయం కోసం వేచి చూస్తున్నా అక్కడున్న ప్రజలందరూ మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ని అభినందించారులి

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / ఆగస్టు 25 / అక్షరం న్యూస్ :-**

దమ్మపేట మండల పరిధిలోని సుధా పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన కొర్సా గంగుల యొక్క దశదినకర్మలో భాగంగా అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని గంగులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగులు కుమారుడైన కొర్సా వెంకటేష్ దొరను పలకరిస్తూ అన్ని విధాలుగా నేనున్నానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులతో పాటు మండల టిఆర్ఎస్ నాయకులు కారం శ్రీరాములు, సోయం వీరభద్రం, వాడే వీరస్వామి, తాటి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మనిషి మానసిక భవనంలో మార్పు రావాలి...

## విశ్వ జంపాల విశ్వ సమాజం వ్యవస్థాపకులు...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 25/అక్షరం న్యూస్...**



ప్రకృతి, పదార్థం ఆధారంగా మనిషి మానసిక భవనలో మార్పు రావాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో విశ్వ సమాజం అవగాహన సదస్సు వజ్రం నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ,భౌతిక శాస్త్రం, శాస్త్రీయ విజ్ఞానం, ప్రజాస్వామ్యక విలువలతో ప్రకృతి ఆధారిత మానవ సంస్కృతి, నాగరికతలు ఏర్పడాలని విశ్వ అన్నారు. ఆధునికత, అభివృద్ధి పేరుతో మానవులు మానవత్వాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవ కారకాలైన భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశాలను మానవ సమాజం నిరంతరం అధ్యయనం చేస్తూ, వాటిని నిత్య జీవిత మానవ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా నూతన సంస్కృతిని నిర్మించవచ్చని తెలిపారు. ప్రకృతి వనరులను విధ్వంసం చేయడం ద్వారా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులను సైతం హరించి వేస్తున్నారని ఆయన అన్నారు. జీవకారకాలకు సకల జీవరాశులలో ఒకటైన మానవ జాతికి గల అవినాభావ సంబంధాన్ని మానవుడు తోసిపుచ్చడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలకు బలికాక తప్పడం లేదన్నారు. మానవజాతి భావితరాలను సురక్షితంగా ఉంచుకోవాలనుకుంటే ప్రకృతి ఆధారిత జీవన విధానానికి శ్రీకారం చుట్టాలని విశ్వ సమాజం బలంగా నమ్ముతుందన్నారు. విశ్వ సమాజం రూపొందించిన సైధాంతిక జీవన సాంస్కృతిక విధానమే ప్రపంచ మానవాళి మనుగడకు దిక్సూచిగా మారుతుందన్నారు. ప్రపంచ దేశాలు సైతం భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశంతో కూడుకున్నటువంటి జీవ కారకాలను గుర్తించి, వాటిని అనుసరించి జీవించకపోతే, మానవుల మధ్య సజాతి ఘర్షణ అనివార్యంగా మారి మానవజాతి మొత్తంగా అంతరించే ప్రమాదం ఉందని విశ్వ హెచ్చరించారు. ప్రజలందరూ ప్రకృతి నియమాలను అనుసరిస్తూ జీవించడం క్రమక్రమంగా అలవాటు చేసుకోవాలని అట్టి జీవన విధానానికి నమూనాగా మానవేతర జంతు జీవజాలాల జీవన విధానాన్ని ప్రకృతిలో వాటి ఉనికిని సరైన పద్ధతిలో అర్థం చేసుకోవడం ద్వారానే మనిషిలో మార్పు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం కన్వీనర్ బాజ సైదులు, ప్రముఖ కవి రచయిత సీనియర్ జర్నలిస్టు నాగవెల్లి జితేందర్ సామ్రాట్, విశ్వ సమాజం కో కన్వీనర్స్ చిర్ర రవి, గిన్నారపు మురళి తారక రామారావు, మోకాళ్ళ రామచంద్రు, జంపాల వెంకన్న, వీరస్వామి, కుంచం దశరథం, గోసు వెంకటేశ్వర్లు, రూపన్ శంకర్, చందా కృష్ణమూర్తి, పగిడి పాల వెంకట్రావు, వేశమల్ల రాజశేఖర్, ఎట్టి రామ దొర, అంకెపాక కిరణ్ కుమార్, దూదిపాల ఉమేష్, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణను శుభ్రం చేసిన మేము సైతం ఫౌండేషన్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 25 / అక్షరం న్యూస్ :-**



కాదేది కళకు అనర్హం అన్నారు నాటిమహాకవి, కాదేదీ సేవకు అనర్హం అంటున్నారు నేటి యువత. దమ్మపేట మండల కేంద్రంలో తంబుల్లా రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేము సైతం ఫౌండేషన్ తరపు నుండి అత్యంత దుర్భరంగా పడి ఉన్న మండల కేంద్రంలోని బస్టాండ్ ను ఆదివారం ఫౌండేషన్ సభ్యులు సొంత ఖర్చుతో శుభ్రం చేశారు. అనంతరం తంబుల్ల రవి మాట్లాడుతూ దమ్మపేట బస్టాండ్ ఎంతటి దుర్భర పరిస్థితిలో ఉందని ఈరోజే తెలిసిందని శుభ్రం చేస్తుంటే అసాంఘిక కార్యకలాపాల యొక్క ఆనవాళ్లు బయటపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి దౌర్భాగ్యానికి కారణం బస్టాండ్ ఆవరణలో విద్యుత్ లైట్లు లేకపోవడమే అని రాత్రి వేళలో చీకటిగా ఉండటంతో ఇంతటి ఘాత గానికి ఆకతాయిలు పాల్పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్టాండ్ ఆవరణలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళలో పూర్తి వెలుగు అందించేలా చూడాలని దీనికి సంబంధించిన గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో కూడా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టామని ఈరోజు కూడా మందలపల్లి చౌరస్తాలోని సాయిబాబా ఆలయం వద్ద జరిగిన ఓ కార్యక్రమానికి మిగిలిన ఆహారాన్ని తమ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందజేయడం జరిగింది అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలి

## అంబులెన్స్ సదుపాయం కల్పించాలి -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.25/ అక్షరం న్యూస్ :**



పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 23 మంది వైద్యులకు గను 12 మంది వైద్యులు మాత్రమే ఉన్నారని, ఇద్దరు గైనకాలజిస్టులకు గాను ఒక్కరే ఉన్నారని, అదేవిధంగా ఆర్థోపెడిక్, కంటికి వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి 24 గంటలు ఆక్సిజన్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గతంలో 50 పడకలకు 50 ఆక్సిజన్ కనెక్టర్స్ ఉండగా ఇప్పుడు కేవలం 20 మాత్రమే ఉన్నాయని తెలిపారు. డయాలసిస్ సెంటర్ మంజూరై నెలలు గడుస్తున్నా ఇంకా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రాలేదని వెంటనే డయాలసిక్ సెంటర్ ప్రారంబించాలని కోరారు. లక్ష మందికి పైగా జనాభా కలిగిన పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సదుపాయం లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు అత్యవసర సేవలకు ఆసుపత్రికి రావాలన్నా, ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళాలన్న నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంబులెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కటికల రంజిత్, సరోజ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా తోడ్పాటు అందించాలి

## మేజర్ ధ్యాన్ చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిడా పోటీలో

## క్రీడలలో గెలుపు ,ఓటములు సహజం భద్రాచలం ఐటిడిపి ప్రాజెక్టు అధికారి: బి. రాహుల్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ / ఆగస్టు.25/ అక్షరం న్యూస్**





జిల్లాలోని వివిధ క్రీడలలో పాల్గొంటున్న యువ క్రీడాకారుల ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికి ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు పాల్వంచ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న మేజర్ ధ్యాన్ చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడాకారుడిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఏ క్రీడలలో అయితే పాల్గొంటారో తప్పనిసరిగా మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని పథకాలు సాధించాలని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని ,మీరు అనుకున్న లక్ష్యం సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడలలో గెలుపు , ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, తప్పనిసరిగా గెలవడానికి యువకులు ప్రయత్నించాలని అన్నారు. ఆర్చరీ అథ్లెటిక్స్ లలో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్ లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు సూచనలు ఇచ్చి తప్పనిసరిగా ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాలలో పిల్లలందరూ మొదటి స్థానంలో గెలుపొందడానికి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహీధర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ క్రీడాకారులను గుర్తించి అథ్లెటిక్స్ లో 50 మంది, ఆర్చరీ లో 40 మంది క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 29న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు బహుమతులు అందించడం జరుగుతుందని, యువకులలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ కళ్యాణ్, అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ ,హాకీ కోచ్ ఇమామ్, టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి, హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ ,వై.వెంకటేశ్వర్లు ,ఇమంది ఉదయ్ జిల్లాలోని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ పోరాట యోధుడు బిపి మండల్

**బీసీల హృదయాలలో మండల్ కు మరణం లేదు**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ**

**నేషనల్ బీసీ కోఆర్డినేటర్ వివేక్ పటేల్**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 25 అక్షరం న్యూస్**

బీసీల ఆరాధ్యుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జన్మదిన సందర్భంగా పెద్దపెల్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహుజన వర్గాల వారు బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద బిపి మండల్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ తాడూరు శ్రీమన్నారాయణ తో పాటు నేషనల్ బీసీ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ ఆధ్వర్యంలో మండల్ జయంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం రాజీలేని పోరాటం చేసి భారత రాజకీయాల్లో తనకంట ప్రత్యేక గుర్తింపు బిపి మండల్ పొందారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు బిపి మండల్ ఆశయాలు కొనసాగించడంలో వెనుకబడిన వర్గాల వారు భిన్నత్వంలో ఏకత్వంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు బీపీ మండల్ ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగింపులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్లతో పాటు పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణరావు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు కామారెడ్డి డెక్లరేషన్ లో ఇచ్చిన హామీలలో భాగంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపు వార్త వింటారని అన్నారు రిజర్వేషన్ ఫలాలు అట్టడుగున్నవారికి దరిచేరే మార్గంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతున్నారని తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు అనంతరం నేషనల్ బిసి కోఆర్డినేటర్ స్వామి పటేల్ మాట్లాడుతూ పెద్దపల్లి ట్యాంకు బండి వద్ద బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా బీసీలకు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఆయన కోరారు బీపీ మండల్ స్ఫూర్తితో బహుజనులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు బీసీలు అస్తిత్వం నిల్చుకోవాలంటే రాజులేని త్యాగాలు చేయవలసి ఉందని తెలిపారు బిపి మండల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న వారిలో రాజేందర్ నాగుల మల్యాల రాజమౌళి నాగుల మల్యాల రాజు కిషోర్ కొప్పుల మల్లయ్య సదానందం క్రాంతి గొల్లపల్లి శంకర్ నరసయ్య చంద్రబాబు చందర్ కాజా మహేశ్వర్ అరుణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.25/ అక్షరం న్యూస్**

పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్ ఐదో వార్డ్ 1951 సంవత్సరంలో పెద్ద పాల చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం లో నెలరోజుల పాటు జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా శ్రావణమాసం మూడో ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించా రు ముందుగా అమ్మవారికి పంచామృతాలు అభిషేకం లలిత సహస్రనామం త్రిశతి ,ఖడ్గమాల ,కుంకుమార్చన మహా నివేదన తీర్థ ప్రసాదం వితరణ జరిగాయి. ఈ కార్యక్రమం లో భాగంగా వివిధ ప్రాంతాల భక్తులు ఆలయానికి బోనాలను ఎత్తుకొని వచ్చి అమ్మవారికి బోనం సమర్పించి వారి మొక్కులను చెల్లించుకొని ఊరువాడ పిల్ల పాపలు పాడి పంటలు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపూర్ నాగేశ్వరావు ,పూజారి గడ్డం భాస్కర్ ,దాస్, కేస్ పాక నిన్నవెంకటేశ్వర్లు, చింతలచెరువు రామ్మూర్తి ,భాగ్యలక్ష్మి, సిహెచ్ గోవర్ధన్, గాదె భాస్కర్, సిహెచ్ చంద్రకళ, సిహెచ్ సాగర్, డి నాగమణి, అనపర్తి నాగేశ్వరరావు ,కొండేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జరిగే సెంట్రల్ సమావేశంలో టిబిజికెఎస్ కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొనాలి




**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఆగస్టు.25/ అక్షరం న్యూస్**

ఈనెల 27వ తారీఖున భూపాలపల్లి లో జరిగే సెంట్రల్ కమిటీ సమావేశానికి టిబిజికెఎస్ కేంద్ర కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ పిలుపునిచ్చారు. రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆగస్టు 27 మంగళ వారం ఉదయం 10.00 గంటలకు భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో( కెటికె-5 కమాన్ దగ్గర ) సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, టిబిజికెఎస్ వైఖరి, భవిష్యత్ కార్యాచరణ ఇతర కార్యక్రమాలపై విస్తృత స్థాయి చర్చలు జరుగుతాయని, కావున ఈ సమావేశానికి సెంట్రల్ కమిటీ సభ్యులు, ఆఫీస్ బేవర్స్ తప్పకుండా, సకాలంలో హాజరు కాగలరని కోరారు. ఈసమావేశంలోతెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన ప్రియురాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 25 అక్షరం న్యూస్:**

-ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ఆందోళన దిగిన ఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన పోలు దాసరి సౌమ్య(21) సంవత్సరాల యువతి అదే గ్రామానికి చెందిన జక్కుల శివకుమార్ (23) సంవత్సరాల యువకునితో గత నాలుగు సంవత్సరాల నుండి ఇరువురు ప్రేమించుకుంటున్నారు. చరవాణిలో ప్రతిరోజు మెసేజ్లు ఫోన్లు మాట్లాడుకోవడం తరచు జరుగుతూ ఉండేదని 22వ తేదీన ఇద్దరము ఇంట్లో నుండి వెళ్లిపోయి పెళ్లి చేసుకుందామని అనుకున్నామని తీరా శనివారం సాయంత్రం నుండి ఇల్లుకు తాళం వేసి కనిపించకుండా పోయారని నన్ను పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని అందుకే తనకు తగు న్యాయం జరిగేంత వరకు తన ఇంటి ముందు యువతి తెలపడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న శ్రీరాంపూర్ పోలీసులు అక్కడికి చేరుకొని ఇక్కడ ఉంటే నీకు న్యాయం జరగదని మేము అబ్బాయి వాళ్ళని పిలిపించి మాట్లాడి నీకు న్యాయం చేస్తామని చెప్పి ప్రియుడి ఇంటి ముందు నుండి పోలీస్ స్టేషన్ వాహనంలో తీసుకువెళ్లడం జరిగింది.

## గుగులోతు పోలికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత సైదులు నాయక్..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 25 (అక్షరంన్యూస్)**

కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన గుగులోతు పోలీ దశదినకర్మ ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నేత, గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలి మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నివాళులర్పించిన వాళ్ళు మాజీ వార్డు మెంబర్ గుగులోతు నరసింహారావు, గోగుల నరసింహారావు, గుగులోతు మంగ్యా, గుగులోతూ బావ సింగ్,గుగులోతు బాలు, బాదావత్తు శోభన్, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దశ మారేనా..!

**ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నతీకరణ ఎప్పుడో..? జిల్లాలోని అత్యధిక ఓపి సేవలు అందిస్తున్న ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరణకు వినతులు వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సారించాలి**





**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 25(అక్షరం న్యూస్):**

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలకమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించాలని స్థానిక ప్రజలు గత కొన్ని ఏండ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నారు. జిల్లాలోనే అత్యధిక ఓపి సేవలు అందించడంలో ముల్కనూర్ ఆరోగ్య కేంద్రం మొదటి స్థానంలో ఉంది. రోజుకి సుమారు 70 మందికి పైగా రోగులు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వస్తుంటారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 10 గ్రామ పంచాయతీలు, నాలుగు సబ్ సెంటర్లు, 16 ఆమ్లెట్ విలేజ్ లు ఉన్నాయి. ఆసుపత్రిలో 14 మంది వైద్య సిబ్బంది, 23 మంది ఆశా కార్యకర్తలు వైద్య సేవలు అందిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ల్యాబ్ టెక్నీషియన్ లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలో రక్త పరీక్షల నిర్వహణకు రోగుల రక్త నమూనాలు సేకరించి టీ హబ్ కి పంపిస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ప్రజలకు జ్వరం వచ్చిన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితులు స్థానికంగా నెలకొన్నాయి. ఆస్పత్రిలో ఇద్దరు ఏఎన్ఎంలు విధులు నిర్వర్తించాల్సి ఉండగా, ఒక ఏఎన్ఎం పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ఒకే ఏఎన్ఎం ఓపి సేవలు, గర్భవతులకు పరీక్షలు, కిట్లతో చేసే ల్యాబ్ పరీక్షలు చేస్తుంది. ఈ కారణంగా ఏఎన్ఎంకు పని ఒత్తిడి తీవ్రమవుతుంది.వెంటనే ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఆసుపత్రికి ఆరు ఎకరాల భూమి ఉండేది. కానీ కాలక్రమేనా అది మూడెకరాలకు తగ్గిపోయింది. దీనికి కారణం ఆసుపత్రికి ప్రహరీ నిర్మాణం లేకపోవడమే. ప్రహరీ నిర్మాణం కోసం ఆసుపత్రి సిబ్బంది పలు సర్వసభ్య సమావేశాలలో చర్చించినా ఫలితం లేకపోయింది. కొన్నేళ్లుగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని విధాల ఉన్నతీకరించి, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆసుపత్రి ఉన్నతీకరణ కోసం కృషి చేస్తున్నాం .**

వైద్యాధికారి డాక్టర్ పి.ప్రదీప్ రెడ్డి ..ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి జిల్లా వైద్యాధికారులు కృషి చేస్తున్నారు. ఆసుపత్రిలో ఉండే మౌలిక సదుపాయాల గూర్చి జిల్లా సమీక్ష సమావేశంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ల్యాబ్ టెక్నీషియన్ ను కేటాయించమని జిల్లా వైద్యాధికారికి ప్రతిపాదనలు పంపించాము. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముల్కనూర్ -1, కొత్తకొండ సబ్ సెంటర్లలో ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణం లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. త్వరలో ప్రభుత్వ సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణం చేపడతాం.

# గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

**గణేష్ ఉత్సవ కమిటీకి పోలీసుల సూచనలు జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 25 :**

గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి, జనగామ రూరల్ సి ఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోడ్ మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదు.మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి,గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదుచేయాలి కోరారు ,మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలి. మండపంలోఎలాంటి మండే పదార్థాలు టపాకులు ఉంచరాదు అన్నారు,మండపం పక్కన ఒక డ్రమ్ము లో నీటిని అందుబాటులో వుంచాలి.మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. డీజేలకు అనుమతి లేదని తెలిపారు చిన్న బాక్సులు/ మైకు కొరకు స్థానిక ఏసీపీ అనుమతి తప్పకుండా తీసుకోవాలి.మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి.అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదు. అలాగే, భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి.రాజకీయ ప్రసంగాలు/స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని/వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉయోగించకూడదు.మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన మరియు సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదు మండపం పైకప్పును టార్పాలిన్లతో కప్పాలి, జంతువులు మండపాలలోకి ప్రవేశించకుండా ఉండాలిమండపాలు వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీలు అమర్చుకోవాలి ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి.పై నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

# గతంలో జరగని విధంగా ప్రజా పాలనలో అభివృద్ధి జరుగుతుంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**కాంగ్రెస్ పార్టీకి ప్రతి డివిజన్ ప్రెసిడెంట్ రథసారథి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి పేదవారికి అందేలా చూడాలిలి**



**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధుల సమావేశం ఆదివారం రాత్రి ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ సమావేశానికి బొంతల రాజేష్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మక్కా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూలి.రామగుండం నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు అదేవిధంగా రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని తెలిపారు ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలు తెలుసుకోని నా దృష్టికి తీసుకురండి అభివృద్ధిని చూడలేక ప్రజలను ఇతర పార్టీ నాయకులు తప్పుదారి చూపించే ప్రయత్నం చేయకూడదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వరకు రేవంత్ రెడ్డి గారు ఉండే విధంగా పూర్తిస్థాయిలో ఇతర రాష్ట్రాల కన్నా ముందు ఉండే దిశలో అభివృద్ధి చేస్తారని రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర గురు అన్నారు ప్రతి డివిజన్లో ఉన్న సమస్యను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే కార్యక్రమం చేస్తాము అన్నారు దానితోపాటు ప్రతి డివిజన్ ప్రెసిడెంట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు తీసుకెళ్లాలని తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి మేయర్ అనిల్ కుమార్ ఆసి పాషా భరత్ గౌడ్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రజావాణి 1.150 ఫిర్యాదులు




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 25(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని బేగంపేట లో మహాత్మా జ్యోతి రావుపూలే ప్రజాభగన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కి మొత్తం 1.150 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య (పజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత దళిత బంధు మంజూరైంది అవి జిల్లా కలెక్టర్ఇం అకౌంట్ లో డబ్బులు ఉన్నాయి అవి ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పితే ఇస్తాను అన్నాను ఇంత వరకు లబ్ధిదారులకు ఇవ్వ లేదని దళిత బంధు సాధన సమితి మండల అధ్యక్షుడు దుర్గం మురళి నేత అన్నారు ప్రభుత్వం వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గం వేణు దుర్గం నారాయణ జాడి పాపయ్య మధుసూదన్ జనగం వీరాస్వామి సునారి సాంబయ్య చేన్నూరి వెంకటేశ్వర్లు దీలీప్ జనగం శోభాన్ బాబు దుర్గం అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## ఏనలేని సేవలకు ముందుండే మన ఎమ్మెల్యే అది శ్రీనివాస్....!

### మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఒకేరోజులో 5 లక్షల ఎల్ఓసి చెక్ అందజేత.






**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు – 25 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం 12 వ వార్డు కు చెందిన గారిదే వంశీ దంపతుల కుమార్తె అన్విక అనే పాపకు పుట్టుకతో మూగ చెవిటి వ్యాధితో బాధపడుతున్నదని,ఆపరేషన్ చేస్తే 10 లక్షల రూపాయలు అవుతాయని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలపగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఒకటే రోజులో 5 లక్షల ఎల్ఓసి చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయించారు.. అడగగానే వెంటనే స్పందించి ఐదు లక్షల ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పాప తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.. కాగా ప్రభుత్వ విప్ తక్షణమే స్పందించడం పట్ల పలువురు హర్షణ వ్యక్తం చేస్తున్నారు..

## రోడ్ ప్రమాదం లో గాయపడిన వ్యక్తికి మన చారిటబుల్.16,500/- ఆర్థిక సహాయం...!




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు – 25 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలోని రాజశ్రీ షాపింగ్ మాల్ ( బట్టల దుకాణం )లో పని చేసే గుడిసె కృష్ణ అనే వ్యక్తి రగుడు గ్రామం వద్ద రోడ్ ప్రమాదంలో గాయాలకుగురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. ఆపరేషన్ ఖర్చు విపరీతంగా ఉన్నది బాధితుడి చేతిలో చిల్లి గవ్వ లేక ఇబ్బందులు పడుతున్నారు కుటుంబ సభ్యులు ఉన్నందువలన దాతల కోసం,ఆదుకునేవారికోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మోటూరి మధు మరియు వారి టీం స్పందించి ట్రస్ట్ తరుపున ?. 16,500/– రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. తదుపరి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుడిసె కృష్ణ కుటుంబ సభ్యులు మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసినారు.
ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల ఆర్ఎంపి పి.ఎం.పి ల సమస్యను పరిష్కరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్



**ఠాగూర్ జ్యోతి నగర్ ఆగస్టు 25**
పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పాలకుర్తి మండల ఆర్ ఎం పి, పి ఎం పి డాక్టర్లు ఆదివారం .రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను విన్నవించారు . ఇటీవల కొంతకాలం నుండి మా పై దాడులు చేస్తు కేసులు పెడతున్నురని తెలుపగా వెంటనే స్పందించి పెద్దపల్లి డి ఎం హెచ్ ఓ తో ఫోన్లో మాట్లాడి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిష్కరించారు.. వెంటనే ఎమ్మెల్యే స్పందించడంపై ఆర్ఎంపి, పిఎంపీలు హర్షం వ్యక్తం చేశారు..

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి..

### ఉన్నత స్థానాలకు ఎదగాలి....!ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
### రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో వేములవాడ లో నిర్వహణ.
### హాజరైన 46 కంపెనీలు.. తరలివచ్చిన యువతీ యువకులు.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు – 25 (అక్షరం న్యూస్):**
యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ మెగా జాబ్ మేళా ఆదివారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రైవేటు కంపెనీలు దాదాపు 46 వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అక్కడ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గురుకుల విద్యాలయాల్లో ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఇటీవల టీచర్ల నియామకానికి మెగా డీఎస్సీ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించి, కీ కూడా విడుదల చేసిందని తెలిపారు. అలాగే గ్రూప్–4 ఉద్యోగాలకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొనసాగుతుందని, గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా పూర్తి చేసి, మెయిన్స్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని వివరించారు. దాదాపు ఈ ఎనిమిది నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత, తల్లిదండ్రులు భాగస్వామ్యులు కావాలని కోరారు. జాబ్ మేళాలు ప్రతి ఆరు నుంచి ఎనిమిది నెలలకు ఒక్కసారి నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ఇక్కడ వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్,తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# పితృస్వామ్య ఆధిపత్యాన్ని దిక్కరిద్దాం !

### మనువాద భావాజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం..!! కోడిపుంజుల జ్యోతి "పి.ఓ.డబ్ల్యు" జిల్లా అధ్యక్షురాలు




**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈరోజు ఎన్టీపీసీ ఆటోనగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో "ప్రగతిశీల మహిళా సంఘం ( పి.ఓ.డబ్ల్యు) ఎన్టీపీసీ టౌన్ కమిటీ" ఆధ్వర్యంలో ఆగష్టు 31, సెప్టెంబర్ 1,2వ, తేదీలలో జరిగే రాష్ట్ర 7వ, మహాసభలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతిలి హాజరై మాట్లాడుతూ... స్త్రీలపై జరుగుతున్న అనేక దోపిడీ, వివక్ష, ఆర్థిక, భౌతిక, సామాజిక, దాడులహింస, నిరవధికంగా కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామిక శక్తి లో మహిళల భాగస్వామ్యం వ్యవస్థీకృత విభాగంలో రోజు రోజుకూ తగ్గిపోతుందనీ పలు రంగాల్లో పురుషులతో సమానంగా వేతనాలు పొందడం లేదు పూర్తిస్తాయి ఉద్యోగులుగా నియమించడము లేదు ఆశా వర్కర్లు గా మధ్యాహ్న భోజన కార్మికులుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేసే కార్మికులు గా అంగన్వాడీ కార్మికులు గా లక్షలాది మంది మహిళలు పని చేస్తున్నారు వీరికి గౌరవం లేదు స్వచ్ఛంద కార్మికులు అని ముద్ర వేసి కనీస వేతనాలు నిరాకరిస్తున్నారు అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని, స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమబాగం కోసం గత అర్ధ శతాబ్దంలో పి.ఓ.డబ్ల్యూ అనేక బహుముఖ పోరాటాలు నిర్వహించిందని, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం, వాటి అమలు కోసం పి.ఓ.డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. పేరుకు మహిళలకు 33% శాతం రిజర్వేషన్ పార్లమెంటులో చట్టం చేసినా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, బిజెపి ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై హింస, మతోన్మాదం పెరిగిపోయిందని, మహిళా మల్లాయోధుల పై బిజెపి ఎంపీ "బ్రిజ్ భూషణ్" వేధింపులకు పాల్పడ్డారని, లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆ చట్ట అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు, బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు. మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సి.ఏ.ఏ, ఎన్.ఆర్.సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని, ఒకే దేశం,త ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్నజాతుల, మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు, తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచివేస్తుందని దుయ్యబట్టారు, పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలు రూపొందించుకోవడానికి హైదరాబాద్ లో ఆగష్టు 31, సెప్టెంబర్ 1, 2వ. తేదీలలో "రాష్ట్ర 7వ, మహాసభలను జరుపుకుంటున్నాం కాబట్టి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని మహిళలు మహిళా కూలీలు, మరియు మహిళా ఉద్యోగులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. లిఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి కా? చిలుక శంకర్, పి.ఓ.డబ్ల్యు అధ్యక్షురాలు, బి సరోజన, ప్రధాన కార్యదర్శి పి కవిత, నాయకురాల్లు కనుక లక్ష్మి, జ్యోతి, టి. లక్ష్మి,లి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీపీ పార్టీలో యువకుల చేరిక

**జ్యోతి నగర్ ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు ఆధ్వర్యంలో రామగుండం కార్పోరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్ ఎన్సీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై మొగులూరి మహేష్, తన అనుచరులకు ఎన్సీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కల యువకులకు ఎన్సీపీ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయని, యువనాయకులకు కార్పోరేషన్ ఎన్నికలలో కార్పోరేటర్లుగా పోటీ చేయడానికి అవకాశాలు లభిస్తాయని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, ముజాహిద్ లు పాల్గొనగా, కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్, జిల్లాల అక్షయ్, ఒంటేరు మనోజ్, ఆరెపల్లి కౌషిక్, యండి.యూసుఫ్, ఇసకపల్లి వస్తిత్, ఆరెపల్లి రమేష్, దుర్గం సంజయ్ తదితరులు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.




# కాకతీయలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**రామగిరి పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 25 అక్షర న్యూస్**
రామగిరి మండలం రత్నాపూర్ లోని కాకతీయ హై స్కూల్లో ఆదివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థు లందరు ఎంతో ఉత్సహంగా శ్రీకృ ష్ణుడు, గోపికల వేషాధారణలో పాల్గొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలుపలానే ఉద్దేశం తో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్ తెలిపారు. ఉట్టి కొట్టే కార్యక్రమం లో గెలుపొందిన విద్యార్థి కి మరియు క్రిష్ణా గోపికలకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షేక్ చేస్తున్న 'హైడ్రా'.. మీ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా? ఇలా తెలుసుకోండి..




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

హైదరాబాద్ని 'హైడ్రా' షేక్ చేస్తోంది. ఆక్రమణదారుల గుండెల్లో రైలు పరుగెత్తిస్తోంది. నాళాలు, చెరువులను మింగేస్తూ చేసిన అక్రమ కట్టడాలను కూల్చేస్తూ దడ పుట్టిస్తోంది.అయితే చాలా మంది తమ ఆస్తులు ఎక్కడ కోల్పోతామన్న ఆందోళనలో ఉన్నారు. హైడ్రా చర్యలు తీసుకునే పరిధి ఏంటి? అని చాలా మంది వెతుకుతున్నారు. మన ఆస్తులు సేఫ్ గా ఉండాలంటే ఏం చేయాలని అని ఇంటర్ నెట్ లో సెర్చింగ్ చేస్తున్నారు? హైడ్రా ఎఫెక్ట్ తమ ఆస్తులపై ఉందా? అనుకొని ఏం చేయాలో తెలీక మదనపడుతున్నారు. అలాంటి వారి కోసమే ఈ కథనం ఇస్తున్నాం. చదవేయండి..హైడ్రా అంటే..తెలంగాణలో కొత్త ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణల తొలగింపే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)ని తీసుకొచ్చారు. జీహెచ్ఎంసీతో పాటు హైదరాబాద్ శివార్లలో మునిసిపాలిటీలు, గ్రామాల్లో ఈ ఆపరేషన్ హైడ్రాను చేపట్టారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు.దడ పుట్టిస్తున్న హైడ్రా..ఆపరేషన్ హైడ్రా ప్రారంభమైన దగ్గర నుంచి ఆక్రమణదారుల గుండెల్లో దడ మొదలైంది. ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై కొరఢా ఝుళిపిస్తుండటతో సర్వత్రా టెన్షన్ మొదలైంది. పలువురు రాజకీయ నాయకులకు సంబంధించిన కట్టడాలపై కూడా బుల్డోజర్లు వెళ్లడంతో సామాన్యుల్లోనూ ఆందోళన రేకెత్తింది. అన్ని పక్కాగా ఉంటే ఓకే కానీ. తెలిసో, తెలియకో ప్రభుత్వం భూముల్లో కట్టడాలు నిర్మిస్తే మాత్రం ఇబ్బందులు తప్పవన్న సంకేతం అందిరికీ వెళ్లింది.'రియల్' దందాతో టెన్షన్..'రియల్' దందా హైదరాబాద్ శివార్లో జోరుగా సాగింది. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ బోర్డులు పెట్టేసి.. వెంచర్లు వేసేసి, నకిలీ పత్రాలతో విక్రయాలు చేసేసి సొమ్ము చేసుకున్నారు. అలాంటి చోట్ల స్థలాలు కొన్న పలువురు సామాన్యులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. తమ భూములు సురక్షితమైనా.. తమ పైనా హైడ్రా ఎఫెక్ట్ పడుతుందా? అని భయపడుతున్నారు.ఇలా చెక్ చేసుకోండి..మీరు కూడా ఇలానే టెన్షన్ పడుతుంటే.. ఇక ఆ టెన్షన్ ని పక్కన పెట్టండి. ఈ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా లేవా అనేది సులువుగా తెలుసుకోవచ్చు. అందుకోసం మీరు ఈ వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ ఆస్తులు ఎఫ్టీఎల్(ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలో ఉన్నాయా లేవా అనేది ఈ లింక్ క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇక్కడ లేక్స్ అనే పేజీ ఓపెన్ అవుతుంది. జిల్లా, మండలం/సర్కిల్, గ్రామాన్ని సెలెక్ట్ చేసుకుంటే వాటి పరిధిలోని సరస్సులు, చెరువులకు సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. దీంతో మన స్థలాలు ఎక్కడున్నాయనేది సులభంగా తెలుస్తుంది. తద్వారా మన ఆస్తులపై హైడ్రా ఎఫెక్ట్ పడుతుందా లేదా అనేది కూడా తెలుస్తుంది.

## అమ్మాయి పిలిచిందని ఆశగా వెళ్లాడు..
## కట్ చేస్తే, సీన్లోకి ఆమెతోపాటు మరో నలుగురు.. ఆ తర్వాత ఏమైందంటే..



వలపు వల.. విసిరితే విలవిలలాడాల్సిందే.. ఇది తెలియక చాలామంది అమాయకులు జేబును గుల్ల చేసుకుంటున్నారు.. తాజాగా.. ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది.. అతనొక వ్యాపారి..అతనికి ఓ అమ్మాయి పరిచయమైంది.. ఆమె ఈవెంట్ ఆర్గనైజర్గా పరిచయం చేసుకుని.. నెంబర్ ఇచ్చింది.. ఇంకేముంది.. ఆ తర్వాత ఫోన్లు కనెక్టయ్యాయి.. తీరా ఏకాంత వేళ ఇంటికి రమ్మని పిలవడంతో గురుడు.. లగెత్తుకుంటూ వెళ్లాడు..

కట్ చేస్తే.. సీన్ రివర్స్ అయ్యింది.. కారులో ఇద్దరూ వెళుతుండగా.. నలుగురు వ్యక్తులు సీన్లోకి ఎంటరయ్యారు.. మహిళను ఎక్కడికి తీసుకెళ్తున్నావంటూ దబాయిస్తూ.. ఆమెను కారులో నుంచి దింపేశారు. అనంతరం కారు ఎక్కి ముందుకు తీసుకెళ్లి.. బెదిరించి డబ్బులు లాక్కుని.. అక్కడి నుంచి పరారయ్యారు.. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్ నగరంలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం.. వ్యాపారి నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటనలో .. మహిళతో సహా ఐదుగురిని గుడ్డిమల్కాపూర్ పోలీసులు ఆగస్టు 20న మంగళవారం అరెస్టు చేశారు. ఫర్నిచర్ వ్యాపారి అయిన బాధితుడు.. ఇటీవల ఈవెంట్ ఆర్గనైజర్గా ఉన్న మహిళను కలిశాడు. ఒక వారం క్రితం, ఆమె వ్యాపార ప్రమోషన్ కార్యకలాపాల గురించి చర్చించడానికి మెహిదీపట్నంలోని తన ఇంటి దగ్గరకు రమ్మని పిలిచింది. వెళ్లిన తర్వాత ఇద్దరు కారులో మాట్లాడుకుంటున్నారు.. ఈ క్రమంలోనే.. కొద్ది నిమిషాల తర్వాత రెండు బైక్లపై వచ్చిన నలుగురు వ్యక్తులు కారును అడ్డగించారు. మహిళను ఎక్కడికి తీసుకెళ్తున్నావని అడిగి ఆమెను కారులో నుంచి దింపేశారు. అనంతరం కారు ఎక్కి ముందుకు వెళ్లాలని బెదిరించారు.అనంతరం వారు అతన్ని ఆసిఫ్ నగర్, సన్ సిటీ, అత్తాపూర్, ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారు..

ఈ సమయంలో వారు ద్వారా డబ్బు బదిలీ చేయాలని అతన్ని బెదిరించారు. తరువాత, అతని దగ్గర నుంచి 90వేలకు పైగా నగదును ట్రాన్స్ఫర్ చేసుకున్నారు. అనంతరం నిందితులు బాధితుడిని మెహిదీపట్నం వద్ద దించి పరారయ్యారు. దీంతో సదరు వ్యాపారి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.బాధితుడు అందించిన వివరాల ఆధారంగా పోలీసులు నిందితులు జోహా ఖాతూన్తో పాటు సయ్యద్ ముస్తఫా అలీ, బషీర్ ముస్తఫా, ముజాఫిర్ అహ్మద్, అబ్దుల్ ఫాజిల్లుగా గుర్తించారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి.. నిందితులందరినీ జ్యుడీషియల్ రిమాండ్కు తరలించారు.

## అంతర పంటగా 50 మొక్కలు పెంచాడు.. చివరకు దూలతీరింది.. అసలేం జరిగిందంటే..



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశ అతని కొంపము ంచింది.. అటవీ ప్రాంతం.. పైగా.. మహారాష్ట్ర పక్కనే ఉండటం.. ఇక మనకెవరు అడ్డు అనుకున్నాడు..ఏజెన్సీ ప్రాంతంలో ఎవరూ పట్టించుకోరులే అనుకుని.. మంచిగా గంజాయ్ సాగు చేశాడు.. కట్ చేస్తే.. కోర్టు అతనికి దిమ్మతిరిగేలా షాకిచ్చింది.. నిషేధిత గంజాయి చెట్లను సాగు చేసిన ఓ వ్యక్తికి ఆగస్టు 20వ తేదీ మంగళవారం ఆసిఫాబాద్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో పాటు దోషికి కోర్టు రూ.లక్ష జరిమానా కూడా విధించింది. 2021లో పోలీసులు కేసు నమోదు చేయగా.. తాజాగా కోర్టు శిక్ష విధించింది..అసలేం జరిగిందంటే.. కుమురమ్ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాబాపూర్ గ్రామానికి చెందిన చునార్కర్ ముకుందరావు అనే వ్యక్తి.. తన పంట పొలంలో గంజాయ్ సాగు చేశాడు.. ఎక్కువ సంపాదించాలనే ఆశతో తన పంటపొలంలో అంతరపంటగా గంజాయ్ సాగుచేశాడు.. 2021 అక్టోబర్ లో ఈ విషయం తెలుసుకున్న పోలీసులు.. పొలంలో పరిశీలించగా.. 50 గంజాయ్ మొక్కలు కనిపించాయి.. ఆ తర్వాత పోలీసులు గంజాయ్ సాగును ధ్వంసం చేసి.. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పొలంలో 50 గంజాయి చెట్లను పెంచినట్లు ఆధారాలను కోర్టులో సమర్పించారు.. ముకుందరావును దోషిగా తేల్చిన ధర్మాసనం.. ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 1 లక్ష జరిమానా కూడా విధించింది.దోషికి జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎంవీ రమేష్ ఈ శిక్షను ఖరారు చేశారు. తీర్పు అనంతరం ఆసిఫాబాద్ పోలీసు సూపరింటెండెంట్ డివి శ్రీనివాసరావు, డిఎస్పీ పి సదయ్య, ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ జి సతీష్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఆర్ నారాయణను.. అభినందించారు. ముకుందరావు దోషిగా నిర్ధారించేందుకు త్వరతగతిని సాక్ష్యాలను సమర్పించడంలో వీరంతా కృషిచేసినట్లు ఎస్పీ తెలిపారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల పోటీ నుంచి వైదొలగనున్న
# రాబర్ట్ కెన్నడీ జూనియర్

అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నుంచి స్వతంత్ర అభ్యర్థి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ వైదొలగనున్నారు. ఈవిషయాన్ని నేడు అమెరికా మీడియా సంస్థలు న్యూయార్క్టైమ్స్, సీఎన్ఎన్ వెల్లడించాయి.ప్రస్తుతం కెన్నడీకి దేశవ్యాప్తంగా 8.7 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్లు ది హిల్ పత్రిక నిర్వహించిన సర్వే పేర్కొంది. ఆయన భవిష్యత్తులో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్నకు మద్దతు ఇవ్వనున్నట్లు అంచనా వేస్తున్నారు.ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్లో ట్రంప్–హారిస్ మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా కెన్నడీ మద్దతు ఆయనకు లభించడంతో స్వింగ్ స్టేట్స్లో ఎన్నికల ఫలితాలను ఇది ప్రభావితం చేసే అవకాశం ఉంది.అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్గా జూనియర్ కెన్నడీ సుపరిచితం. ప్రజారోగ్యానికి సంబంధించిన కుట్ర కోణాలను కెన్నడీ ప్రమోట్ చేస్తారనే విమర్శలున్నాయి. ఆయన కూడా ట్రంప్, కమలాకు పోటీగా ఎన్నికల బరిలోకి దిగారు. కానీ, ప్రచారంలో అనుకున్నంత దూకుడు లేదు. ముఖ్యంగా ప్రధాన ఓటర్ల నుంచి స్పందన కరవైంది. ఈనేపథ్యంలో ఆయన శుక్రవారం అమెరికాలోని అరిజోనా నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆయన ప్రచార బృందం వెల్లడించింది. అదే కూడా సస్పెండ్ చేయవచ్చని సీఎన్ఎన్ అంచనా వేసింది.

## కెనడాలో కీలక రైల్ నెట్వర్క్ల బంద్..
## ఉత్తర అమెరికాపై తీవ్ర ప్రభావం




కెనడాలోని రెండు కీలక రైల్ నెట్వర్క్ల కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఉత్తర అమెరికా ఆర్థికవ్యవస్థ పై ప్రతికూల ప్రభావం పడనుంది.కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ సంస్థలకు చెందిన 9,000 మంది ఉద్యోగులు నేడు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. అమెరికా–కెనడా మధ్య రైల్ మార్గంలో ఎగుమతి అయ్యే సరకుల్లో మూడోవంతు ఈ సంస్థలే తరలిస్తాయి. ఫలితంగా అమెరికాలోని వ్యవసాయ, ఆటోమొబైల్, గృహనిర్మాణ, ఇంధన పరిశ్రమలకు అవసరమైన ముడిసరకు సరఫరా చేయడంలో తీవ్ర అవరోధాలు ఏర్పడనున్నాయి.అమెరికా–కెనడా పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడటంతో ఈ సమ్మె ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంజిన్లు, ట్రాన్స్మిషన్లు, ఇతర పరికరాల సరఫరా తగ్గితే అమెరికాలోని ఆటోమొబైల్ పరిశ్రమలు కూడా తాత్కాలికంగా మూతపడే అవకాశం ఉంది. ముఖ్య ంగా అమెరికా రైతులు ఎరువుల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక కెనడా సరిహద్దుల్లో నిర్వహించే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు క్లోరిన్ సరఫరా కూడా నిలిచిపోనుంది. రోడ్డు మార్గంలో ఈ సరకును రవాణ చేయడానికి తగినన్ని ట్రక్కులు అందుబాటులో లేవు.అండర్సన్ ఎకనామిక్ గ్రూప్ అంచనాల ప్రకారం మూడు రోజుల్లో 300 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేసింది.

అదే వారంపాటు ఈ ఆందోళన కొనసాగితే బిలియన్ డాలర్ల ఆర్థికనష్టం వాటిల్లనుంది. ఈ సంస్థలు సమ్మెలోకి వెళ్లనున్న నేపథ్యంలో గత వారం నుంచే ప్రమాదకరమైన కెమికల్స్ సరఫరా ఆర్డర్లను తీసుకోవడం మానేసినట్లు తెలుస్తోంది.కెనడా నేషనల్(సీఎన్), ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ (సీపీకేసీ) సంస్థలు ఏకకాలంలో సమ్మెకు దిగడం ఇదే తొలిసారి. 2022లో సీపీకేసీ సంస్థ 60 గంటలు మూతపడింది. ఇక 2019లో సీఎన్ సంస్థ దాదాపు తొమ్మిది రోజులపాటు సమ్మె కారణంగా పని చేయలేదు. ఈ సమ్మెను ఆపేందుకు ఇప్పటికే కెనడా కార్మిక శాఖ మంత్రి, ఆ సంఘాలు, సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నారు.

# షేక్ హసీనాకు షాక్..



ఢాకా: మాజీ ప్రధాని షేక్ హసీనాకు బంగ్లాదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆమె దౌత్య పాస్పోర్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది.రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్లో ఆశ్రయం పొందుత ున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రా ంగానికి యూనస్ సారథిగా నియమితుల య్యారు. ఈ ప్రభుత్వమే పాస్పోర్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆమెకు దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండాపోతాయి. ఆ పాస్పోర్టు వల్లే ఆమె బంగ్లాదేశ్ నుంచి భారత్కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటుచేసుకున్న హింసాకాండకు సంబంధించి హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్పీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండు చేశారు."మన పొరుగుదేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడినుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునే ందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు (భారత్ను ఉద్దేశిస్తూ) న్యాయబద్ధంగా బంగ్లాదేశ్కు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి" అని ఆలంగిర్ పేర్కొన్నారు. రిజర్వేషన్ వ్యతిరేక నిరసనల్లో వందలమంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మరణాలకు హసీనా, ఆమె అనుచరులపై 30కి పైగా కేసులు నమోదు అయ్యాయి.

# జులై 3న రెండు ఐపీఓలు.. రూ.2,700 కోట్ల సమీకరణ




దిల్లీ: ఎంక్యూర్ ఫార్మా ఐపీఓ జులై 3-5 మధ్య జరగనుంది. ధరల శ్రేణిని రూ.960-1,008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది.కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు విక్రయించనుంది. మదుపర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, జెఫరీస్ ఇండియా, యాక్సిస్ క్యాపిటల్, జేపీ మోర్గాన్ ఇండియా ఈ ఐపీఓకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.ఈ ఐపీఓలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత మదుపర్లకు 50 శాతం, రిటైల్ మదుపర్లకు 35 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు15 శాతం షేర్లను కేటాయించారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధరకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది.బన్సల్ వైర్ ఐపీఓ..స్టీల్ వైర్ల తయారీ సంస్థ బన్సల్ వైర్ ఇండస్ట్రీస్ సైతం జులై 3-5 మధ్య ఐపీఓకి రాబోతోంది. రూ.745 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243-256గా నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తిగా కొత్త షేర్ల జారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. మదుపర్లు కనీసం రూ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఐపీఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.ఈ ఐపీఓలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్తరకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రీలోని తయారీకేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హతగల సంస్థాగత మదుపర్లకు 50 శాతం, రిటైల్ మదుపర్లకు 35 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు (%చీ××ం%) 15 శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్.. ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారుచేసి ఎగుమతి చేస్తోంది.

# 21 లక్షల కోట్లకు రిలయన్స్ మార్కెట్ క్యాప్.. తొలి భారతీయ కంపెనీగా చరిత్ర




దిల్లీ: ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అరుదైన ఘనత సాధించింది.మార్కెట్ విలువ పరంగా రూ.21 లక్షల కోట్లతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. శుక్రవారం మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేరు సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. ఒకానొక సమయంలో కంపెనీ షేరు విలువ 1.69శాతం ఎగబాకి రూ.3,129కి చేరుకోవడంతో మార్కెట్ విలువ పెరిగింది. దీంతో రిలయన్స్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి స్టాక్ విలువ ఇప్పటివరకు 20శాతానికి పైగా పెరిగింది. తన టారిఫ్‌లను పెంచనున్నట్లు టెలికాం సంస్థ రిలయన్స్ జియో గురువారం ప్రకటించింది. ఒక్కో ప్లాన్ మీద కనిష్ఠంగా 12.5 శాతం నుంచి గరిష్ఠంగా 25 శాతం వరకు పెంచింది. కొత్త రీఛార్జి ప్లాన్లనూ తీసుకొచ్చింది. కొత్త టారిఫ్ అమలు నాటి నుంచి రోజుకు 2 జీబీ కంటే ఎక్కువ డేటా ఇచ్చే ప్లాన్లలో మాత్రమే అపరిమిత 5జీ డేటా సౌకర్యం ఉంటుందని వెల్లడించింది. ఈ కొత్త ధరలు జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ ప్రకటనతో షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో బ్రోకరేజ్ సంస్థలు కూడా సానుకూల రేటింగ్‌లు ఇవ్వడం రిలయన్స్‌కు కలిసొచ్చింది.

# క్రోమ్‌లో కొత్త ఫీచర్లు.. ఎలా ఉపయోగపడనున్నాయంటే?



బ్రౌజర్ అంటే చాలామందికి వెంటనే గుర్తొచ్చేది గూగుల్ క్రోమ్. మెరుగైన సెర్చ్ అనుభవాన్ని అందించడం కోసం గూగుల్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను జోడిస్తుంటుంది.తాజాగా కొన్ని కొత్త ఫీచర్లను పరిచయం చేస్తున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది.21 లక్షల కోట్లకు రిలయన్స్ మార్కెట్ క్యాప్.. తొలి భారతీయ కంపెనీగా చరిత్రక్రోమ్‌లో తీసుకొచ్చిన కొత్త ఫీచర్లివేక్రోమ్ ఏదైనా రెస్టరంట్ కోసం వెతికే సమయంలో బ్రౌజర్ మీ సమయాన్ని ఆదా చేస్తుంది. ఉదాహరణకు.. మీరు ఏదైనా రెస్టారంట్ కోసం సమాచారం వెతుకుతుంటే సెర్చ్ బార్ దగ్గర కొత్తగా మూడు కొత్త షార్ట్‌కట్ బటన్‌లు కనిపిస్తాయి. వాటి సాయంతో ఆ రెస్టరంట్ ఫోన్ నంబర్, రూట్ మ్యాప్, రివ్యూస్ సింగిల్ క్లిక్‌తో తెలుసుకోవచ్చు. ఈ ఫీచర్ ప్రస్తుతం ఆండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. రానున్న రోజుల్లో ఐఫోన్ యూజర్లు వినియోగించకోవచ్చు.గూగుల్ మెటీరియల్ యూ డిజైన్ లాంగ్వేజ్‌కు అనుగుణంగా టాబ్లెట్లలోని క్రోమ్ బ్రౌజర్‌లో అడ్రస్ బార్‌ను రీడిజైన్ చేశారు. సెర్చ్ చేస్తున్న సమయంలోనూ యూజర్లకు సెర్చ్ బార్ కిందనే డ్రాప్ డౌన్ కనిపిస్తుంది. అందులో ఇటీవల చూసిన వెబ్‌సైట్లు, మీరు వెతుకుతున్న విషయానికి సంబంధించిన ఇతర అంశాలు కనిపిస్తాయి.ఆండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్న ట్రెండింగ్ సెర్చెస్ ఫీచర్‌ను ఇప్పుడు ఐఫోన్‌లోకి తీసుకొచ్చారు. యాపిల్ యూజర్లు కూడా సెర్చ్ బార్‌పై క్లిక్ చేస్తే ప్రస్తుతం ఆ ప్రాంతంలో ట్రెండింగ్‌లో ఉన్న అంశాల జాబితా కనిపిస్తుంది.డిస్కవర్ ఫీడ్‌లో కొత్తగా లైవ్ స్పోర్ట్స్ కార్డులు కనిపించనున్నాయి. మీరు గతంలో వెతికిన విషయాలకు సంబంధించిన వార్తలు, స్పోర్ట్స్ కార్డులు ఇందులో కనిపిస్తాయి. మూడు చుక్కలను మెనూని ఉపయోగించి డిస్కవర్ ఫీచర్‌ని కస్టమైజ్ చేసుకోవచ్చు.రైళ్లు, బస్సు వేళలకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను ఇకపై క్రోమ్ సెర్చ్‌లో పొందొచ్చు. సెర్చ్ బార్‌లో షెడ్యూల్ అని టైప్ చేయగానే.. మీరున్న ప్రాంతానికి చెందిన రవాణా సర్వీసుల షెడ్యూల్ వెబ్‌సైట్ సజెషన్స్‌లో వస్తుంది.గమనిక: ఈ ఫీచర్లు ఇంకా అన్ని ప్రాంతాల వారికి, యూజర్లకు అందుబాటులోకి రాలేదు. ప్రయోగాత్మకంగా కొంతమందికే ఈ ఫీచర్లు పని చేస్తున్నాయి. త్వరలో గూగుల్ పూర్తిస్థాయిలో ఈ సదుపాయాలను అందిస్తుంది.

# చెట్టినాడ్ ప్రాన్స్ మసాలా

**కావలసినవి:** శుభ్రం చేసిన రొయ్యలు: అరకేజీ, దాల్చిన చెక్క: చిన్న ముక్క, యాలకులు: రెండు, ఉల్లిపాయలు: రెండు, టొమాటోలు: రెండు, ఉప్పు: తగినంత, నూనె: పావుకప్పు, కరివేపాకు రెబ్బలు: నాలుగు, సోంపు: చెంచా, మిరియాలు: రెండు చెంచాలు, జీలకర్ర: చెంచా, ఎండుమిర్చి: నాలుగు, దనియాలు: చెంచా, పసుపు: అరచెంచా, అల్లంవెల్లుల్లి పేస్టు: రెండు చెంచాలు.

**తయారీ విధానం:** ముందుగా స్టవ్‌మీద కడాయిని పెట్టి సోంపు, మిరియాలు, జీలకర్ర, ఎండుమిర్చి, దనియాలు వేయించుకుని తీసుకోవాలి. ఈ మసాలా దినుసుల్ని మిక్సీలో వేసుకుని పావుకప్పు నీళ్లు పోసి మెత్తని పేస్టులా చేసుకుని ఇందులో అల్లంవెల్లుల్లి పేస్టు, పసుపు వేసి కలపాలి. ఇప్పుడు స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేసి దాల్చినచెక్క, యాలకులు, కరివేపాకు వేయించుకుని ఉల్లిపాయముక్కలు వేయాలి. అవి ఎర్రగా వేగుతున్నప్పుడు టొమాటో గుజ్జు వేసి కలపాలి. టొమాటో గుజ్జు మగ్గాక పావుకప్పు నీళ్లు పోసి, చేసిపెట్టుకున్న మసాలా, తగినంత ఉప్పు వేసి కలిపి అయిదు నిమిషాలయ్యాక రొయ్యల్ని వేయాలి. అన్నింటినీ కలిపి కూర దగ్గరకు అవుతున్నప్పుడు స్టవ్‌ని కట్టేయాలి.



# జాగ్రత్తగా లేకపోతే ఈ సమస్యలు తప్పవు!



లైంగిక హింస, సురక్షితమైన గర్భనిరోధక సాధనాలు/పద్ధతులు పాటించకపోవడం.. ఇలా కారణమేదైనా అవాంఛిత గర్భం దాల్చడం, సమాజానికి/కుటుంబానికి భయపడి గుట్టు చప్పుడుకాకుండా ఇంట్లోనే తమకు తామే అబార్షన్ చేసుకునే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.అయితే ఇలాంటి అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఏడాదికి సుమారు యాభై వేల మంది మహిళలు మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. అంతేకాదు.. ఇలాంటి స్వీయ వైద్యం భవిష్యత్తులో సంతానలేమితో పాటు ఇతర ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకూ కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం రండి..

**ఇన్ఫెక్షన్‌తో సంతానలేమి!**

ఇంట్లోనే అబార్షన్ చేసుకునే క్రమంలో మాత్రలు వాడడం, లేదంటే ఇతర పరికరాల్ని ఉపయోగించడం వల్ల గర్భాశయం పూర్తిగా శుభ్రపడకపోవచ్చు. తద్వారా అధిక రక్తస్రావం, జననాంగాల్లో ఇన్ఫెక్షన్.. వంటి తీవ్ర సమస్యలు తలెత్తచ్చు. ఇది క్రమంగా గర్భా శయం వరకు పాకి సంతానలేమికి సైతం దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇన్ఫెక్షన్ మూలంగా రక్తం కలుషితమవడం, ఇది శరీరమంతా పాకి ప్రాణ సంకటం కావచ్చని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఇలాంటి అసురక్షిత గర్భ స్రావాలకు పూర్తి దూరంగా ఉండడం మంచిదని చెబుతున్నారు.

**అధిక రక్తస్రావంతో ముప్పు!**

స్వీయ అబార్షన్లు అధిక రక్తస్రావానికి దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్నే పేర్కొంటున్నారు. ఇలాంటి అసురక్షిత పద్ధతుల వల్ల ఒక్కోసారి రక్తనాళాలు డ్యామేజ్ అయి అంతర్గత రక్తస్రావం అయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు. ప్రాణాల మీదకు వచ్చే దాకా ఈ సమస్యను గుర్తించలేం.అలాగే గర్భస్రావం చేసుకోవడమంటే బలవంతంగా నెలసరిని ప్రారంభి ంచడమే! ఈ క్రమంలో అయ్యే బ్లీడింగ్‌ని అదుపు చేయడం కష్టమే అంటున్నారు నిపుణులు. ఇలా ఈ రెండు పద్ధతుల కారణంగా ఎక్కువ మొత్తంలో రక్తం బయటికి వెళ్లిపోయి రక్తహీనత తలెత్త డంతో పాటు అవయవాలకు రక్తం, ఆక్సిజన్ అందక అవి దెబ్బతి నడం, ఒక్కోసారి ప్రాణాలకూ ముప్పు వాటిల్లచ్చని చెబుతున్నారు.

**మోతాదుకు మించితే విషమే!**

స్వీయ అబార్షన్లలో భాగంగా కొంతమంది హెర్బల్ పద్ధతుల్ని అనుసరిస్తుంటారు. ఇవి సహజసిద్ధమైనవే కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నది వారి భావన. అయితే వీటివల్ల కూడా పలు తీవ్ర అనారోగ్యాలు తప్పవంటున్నారు నిపుణులు. మోతాదుకు మించి వీటిని తీసుకోవడం వల్ల అవి మేలు చేయడానికి బదులు విషపూరితంగా మారే ప్రమాదమే ఎక్కువంటున్నారు. ఈ క్రమంలో వీటిలోని అదనపు టాక్సిన్లు, ఇతర సమ్మేళనాలను వేరుచేసి తొలగించే క్రమంలో కాలేయంపై అధిక ఒత్తిడి పడుతుంది. తద్వారా అది డ్యామేజ్ అవడం లేదంటే పూర్తిగా దెబ్బతినే ప్రమాదమూ లేకపోలేదట!

# ఈ చెట్టుకు ఆడతోడు కావాలి!

మనుషులకు తోడు అవసరం కాబట్టి- పెళ్లీడుకొచ్చిన మగపిల్లలకు తగిన అమ్మాయిలను ఇంట్లో వాళ్లు వెతికి పెట్టడం సహజం. అయితే ఎప్పుడైనా చెట్లకి తోడును వెతకడం చూశారా!!ఇంగ్లండ్‌లోని సౌతాంప్టన్ యూనివర్సిటీకి వెళితే తోడును కోరుకునే చెట్టునూ, అందుకోసం వెతికే శాస్త్రవేత్తలనూ మనం చూడొచ్చు. చాలా ఏళ్ల క్రితం దక్షిణాఫ్రికాలోని నోయే అడవిలో మొదటిసారి 'ఎన్‌సెపలోటాస్ వూడి' అనే చెట్టును కనుగొన్నారు శాస్త్రవేత్తలు. పర్యావరణానికి మేలు చేసే వూడీ వృక్షాలను చాలానే గుర్తించారు కానీ అవన్నీ మగవే.

ఎక్కడా ఆడ చెట్టు ఆనవాళ్లు దొరకలేదు.అయితే ఇప్పుడా మగచెట్లు అంతరించిపోయే దశకు రావడంతో శాస్త్రవేత్తలు వాటికి తోడును వెతికే పనిలో పడ్డారు. అందుకోసం సౌతాంప్టన్ యూనివర్సిటీ సాయం తీసుకుని ప్రపంచంలోని అడవులన్నీ జల్లెడ పడుతున్నారు. డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించి వీడియోలూ, ఫొటోలూ తీయిస్తున్నారు. ఏఐ సాయంతో వాటిలో ఎక్కడైనా ఆడ వూడీ ఆనవాళ్లు కనిపిస్తాయేమోనని వెతుకుతున్నారు. వూడీకి పెద్ద కష్టమే వచ్చిపడింది కదూ!



# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 25 లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు

**- ఇరుకుల్ల రామకృష్ణ**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ %ఎ106రా% ఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్ స్థానిక నేలకొండపల్లి వాసవి భవనంలో జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో ఈ సంవత్సరం రెండువేల క్లబ్స్ పనిచేస్తున్నాయి.. ఇప్పటివరకు ప్రతి క్లబ్ సుమారుగా 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వారి క్లబ్ స్థాయిని బట్టి సేవ కార్యక్రమాలు చేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారుగా ఇప్పటివరకి 25 లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు జరిగినట్లు తెలియజేశారు మార్చి నెలలో లక్ష 30 వేల నోట్ బుక్స్ బీద విద్యార్థులకు సుమారు 25 లక్షల రూపాయల విలువగల నోట్ బుక్స్ ప్రతి యాక్టివ్ క్లబ్ కి 100 నోట్బుక్ చొప్పున అందజేశామని తెలియజేశారు జూన్ నెలలో డాన్ టు డస్క్ ప్రోగ్రాం సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఒక్కరోజు ఇంటర్నేషనల్ లో ఉన్న ఆల్ క్లబ్స్ సేవా కార్యక్రమం 60 లక్షల రూపాయల విలువగల అందులకు వికలాంగులకు చేతి కర్రలు మరియు నిత్యవసర సరుకులు కూరగాయల వ్యాపారస్తులకు తోపుడుబండ్లు పర్మినెంట్ ప్రాజెక్టు కింద వాటర్ ట్యాంకులు క్లబ్ స్థాయిలో అందజేశారని తెలియజేశారు. నవంబర్ నెలలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుంచి ప్రతి క్లబ్లో ఒక బీద విద్యార్థికి 5000 రూపాయల చొప్పున కోటి రూపాయలు ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా అందజేస్తామని తెలియజేశారు. ఇంటర్నేషనల్ పరంగా ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్నటువంటి సేవా కార్యక్రమాలకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ ఉపాధ్యక్షులు గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, చిదిరాల లింగయ్య,కడవెండి శ్రీనివాస్, రేగూరి హనుమంతరావు , పోలిశెట్టి శ్రీ శివకుమార్, దోసపాటి వెంకటేశ్వరరావు వైస్ గవర్నర్ ధార నరసింహారావు క్యాబినెట్ సెక్రటరీ గోళ్ళ రాధాకృష్ణమూర్తి కోశాధికారి మా శెట్టి వరప్రసాద్ ,గేల్ల జగన్మోహన్రావు ,దారా మల్లికార్జునరావు గౌరవ అతిథి రేగూరి వాసవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ,డిస్టిక్ ఆఫీసర్స్, రీజియన్ చైర్పర్సన్, జోన్ చైర్పర్సన్, క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు నేలకొండపల్లి నుంచి హెూ స్ట్ క్లబ్ సభ్యులు దోసపాటి చంద్రశేఖర్, రేగురి వాసవి , గెల్ల కృష్ణారావు, కొత్త కరుణ, కొత్త వెంకటేశ్వరరావు ,కొత్త రమేష్, కొత్తా రాణి దోసపాటి నాగేశ్వరరావు,, దోసపాటి వెంకటేశ్వరరావు, దోసపాటి అచ్యుతు రామయ్య సుమారుగా 200 మంది పాల్గొని విజయవంతం చేశారు.




# బండి అనసూయమ్మ మృతదేహాన్ని సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నేత పరికిపల్లి శ్రీనివాస్

**ఖమ్మం/వైరా ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** పెద్ద గోపతి గ్రామానికి చెందిన బండి వెంకటి మాతృమూర్తి బండి అనుమాయమ్మ 92 సం. అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను ఆమె పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను మాట్లాడుతూ కొడుకు ఎంత వయసు వచ్చిన తల్లికి చిన్న పిల్లాడిలా ప్రేమను పెంచుతుందని బండి వేంకటీ కి 60 సం. వచ్చిన తల్లి మరణం జీర్ణించుకోలేక గుండె పగిలేలా ఏడ్వడం చాలా బాధ అనిపించిందని తల్లి ప్రేమ ను ఎవరు పంచలేరని ప్రతి ఒక్కరు తల్లీ తండ్రులను కంటికి రెప్పలా చుస్కోవాలి అని తల్లి తండ్రులు దైవ సమానులు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి రంజిత్, దొడ్డ బాబు, శేషయ్య, అర్జున్, కిరణ్, ఉపేందర్, రామకృష్ణ, నరేష్ తదితరులు ఉన్నారు.



# సమాజంలో అశాస్త్రీయ భావనల్ని తొలగించాలి

**- శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జెవివి కృషి**
**- 5వ జిల్లా మహాసభలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు**
**- నూతన జిల్లా కమిటీ ఎన్నిక**
**- జిల్లా అధ్యక్షులుగా వి. మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె.రామారావు,**
**- కోశాధికారిగా టి.శివన్నారాయణ ఎన్నిక**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** సమాజంలో పేరుకుపోయిన అశాస్త్రీయ భావనల్ని తొలగించేందుకు, శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు, కోశాధికారి ఆర్. వౌరప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో టి.శివన్నారాయణ, వి.సునంద, ఆర్.శ్రీరాములు అధ్యక్షతన జరిగిన జిల్లా 5వ మహాసభలో వారు మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి న్నారు . నేటి సమాజంలో అశాస్త్రీయ భావనలు పెరిగిపోతున్న నేపథ్యంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతి ఏటా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు పెట్రేగిన సవుయంలో జెవివి కార్యకర్తలు ఆయా సందర్భాల్లో వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో జెవివి జిల్లా కమిటీ విస్తృత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయువున్నారు. ఈ సభలో రాష్ట్ర బాధ్యులు అలవాల నాగేశ్వరరావు, సీనియర్ నాయుకులు మల్లెంపాటి వీరభద్రరావు తదితరులు మాట్లాడుతూ కాలంలో జిల్లాలో చేపట్టబోయే ార్యకలాపాలపై జిల్లా కమిటీకి దిశ నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికను ప్రతినిధులు ఆమోదించారు. మహసభలో విద్యపై, పర్యావరణ పరిరక్షణపై తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. అనంతరం ప్రతినిధులు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.మోహన్, కె.రామారావు.. జెవివి 5వ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి గా టి.శివన్నారాయణ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవ్యాధ్యక్షులుగా మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకుల లక్ష్మీనారాయణ, ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా తాతా రాఘవయ్య, వి.సునంద, నారాయణ, కోమటి లింగమూర్తి, ఎస్వి రవే న్ష్, పి.రావుకృష్ణ, జిల్లా కార్యదర్శులుగా సిహెచ్ భాస్కర్రెడ్డి, కె.వెంకటేష్,డాన్బాస్కో, బి.ప్రవీణ్, రాజయ్య, వి.సుజాత ఎన్నికయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్గా ఏ.నాగేంద్రం, విద్య సభ్ కమిటీకి ఇ.వెంకటేశ్వర్లు, ఆరోగ్య కమిటీకి డాక్టర్ సి.భారవి, సమత కమిటీకి కె.రాములమ్మ, కల్చరల్కు పి.సీతారామారావుకు, చెకుముకికి ఎల్వి రెడ్డి, మీడియా కమిటీకి నామా పుర్నషోత్తం, లీగల్కు ఎస్విఆర్ పురుషోత్తవురావు కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.










# ట్రైనీ డాక్టర్పై అత్యాచారం అమానుషం

**- నవయువ యూత్ క్లబ్ సభ్యులు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :** సామూహికంగా ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేయడం అమానుషమని మైలార్దేవ్పల్లి డివిజన్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు అన్నారు. శనివారం రాత్రి బుద్వేల్ రైల్వే స్టేషన్ లో ట్రైనీ డాక్టర్ పై సామూహిక అత్యాచారాన్ని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోల్కత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, రామారావు, ధనుంజయ్, శేఖర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ మండలంలో ఘనంగా బోనాలు..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని గ్రామాలలో రామానుజవరం గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామ గ్రామాన ఆడపడుచులు బోనాలు ఎత్తి, కోరుకున్న మొక్కలు తీర్చి, ఎటువంటి మహమ్మారి సోకకుండా గ్రామాన్ని, కుటుంబాలను చల్లగా చూడాలని, పాడిపంటలు, వర్షాలు సమృద్ధిగా కు, సుఖ సంతోషాలతో తులతూగాలని ప్రబల ప్రభలతో గ్రామ మొత్తం ఊరేగింపుగా తిరుగుతూ డీజే, మేళ తాళాలు చప్పులతో ఆడపడుచులు ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు..

## రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి..

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్..**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని టిపిసిసి అధికార ప్రతినిధి, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేత డాక్టర్ గంగదేవుల లోకేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ సెమినార్ హాల్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం విద్యార్థులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు సకల జనుల సమ్మె చేయటం ద్వారానే ఆనాడు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి నామినేట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఇప్పటికే నామినేటెడ్ పదవుల కోసం అనేకమంది ఉద్యమకారులు వేచి చూస్తున్నారని వారిని గుర్తించి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 2002 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనం..




**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** 2002 బ్యాచ్ చెందిన 40 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఆదివారం నగరంలోని ఓ హెూటల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విధినిర్వహణలో భాగంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని ఆనందంగా గడిపారు. నిత్యం పని ఒత్తిడిలో వుండే సహచరులు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ..అనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## పద్మశ్రీ హిల్స్ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ హిల్స్ కాలనీ నిర్వాహకులు వెంకటపతి దాసు కాలనీ పార్కులో హరే కృష్ణ హరే కృష్ణ నామంతో ఘనంగా చేపట్టారు. ఈ వేడుకలు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమరేందర్ రెడ్డి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత ప్రవచనాలు హరే కృష్ణ సంకీర్తనలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వేడుక చివరలో టచ్ స్టోన్ స్కూల్ బాలబాలికలతో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హైడ్రాకు మద్దతుగా హైడ్రా వాక్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :** గండిపేట్ మండల పరిధిలోని గండిపేట్ ఉస్మాన్ సాగర్ వద్ద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైడ్రాకు మద్దతుగా హైడ్రా వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఉస్మాన్ సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో చాలా భూములు ఉండేవని ఇప్పుడు భూమిని కబ్జా చేసి కొన్ని అంతస్తుల భవనాలు నిర్మించారన్నారు. దీనికి కారణంగా నీటి కాలుష్యం, గాలి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. కాగా ప్రభుత్వం హైడ్రా ఆపరేషన్ ఏర్పాటు చేసి జంట జలాశయాలను కాపాడుతుండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు , రేపు ఖమ్మంలో సోషల్ మీడియా రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు..

**- సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వై విక్రమ్**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్) ఖమ్మం:** ఈనెల 26,27 తేదీల్లో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో జరిగే రాష్ట్ర సోషల్ స్థాయి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వై విక్రమ్ తెలిపారు. మతోన్మాద ప్రమాదం సోషల్ మీడియాపై జరుగుతున్న ట్రోల్స్, దాడులు - కౌంటర్, ఫేక్ న్యూస్-ఫ్యాక్ట్ చెకింగ్, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు - సోషల్ మీడియా ప్రాధాన్యత ,లోకల్ బాడీ ఎన్నికలు, (వాట్సాప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ అప్డేట్స్),ఏ.ఏ., ట్విట్టర్ క్యాంపెయిన్స్,నెట్వర్క్ నిర్మాణం-కర్తవ్యాలు తదితర అంశాలపై క్లాస్ లు జరుగుతాయి అని తెలిపారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు ఎండి అబ్బాస్, బండారు రవికుమార్, జగదీష్, ప్రవీణ్, పిట్టల రవి, సుందర్ పాల్గొని అంశాలపై బోధిస్తారని ఆయన తెలియజేశారు. కావున సోషల్ మీడియా కేడర్ అందరూ 27వ తారీకు ఉదయం 9 గంటలకల్లా ఖమ్మం చేరుకోవాలని ఆయన కోరారు.

## జంపాల సుందరమ్మకు బీపీ నాయక్ ఘన నివాళి..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 25 (అక్షరంన్యూస్) బోనకల్ :** జంపాల సుందరమ్మకు కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ నివాళులర్పించారు. బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్లపాడు గ్రామానికి చెందిన జంపాల రవి మాతృమూర్తి జంపాల సుందరమ్మ గత కొంతకాలంగా అనారోగ్య కారణాలవల్ల ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆళ్లపాడు రవి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షులు కాలసాని పరశురాం, భూక్య రమేష్ నాయక్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని, బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు జిల్లా ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భువిపై శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినం శ్రీకృష్ణ జన్మాష్టమి అని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర రోజున యువతి యువకులు ఉట్ల పండుగను ఆనందంగా జరుపుకుంటారని కూడా తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా, ప్రతి ఒక్కరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి, సుఖ సంతోషాలు నింపాలని, ఆయురారోగ్యాలతో నిండిన జీవితం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికకు రెండు నామినేషన్లు ..





**ఖమ్మం/ వైరా ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని ఎన్నికలకు ఆదివారం వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి 1:00 వరకు నామినేషన్ లు స్వీకరించారు. అధ్యక్షుని పోటీలో మిట్టపల్లి కిరణ్ కుమార్ మిట్టపల్లి రాఘవరావు నామినేషన్లు వేశారని స్క్రూట్ ని అనంతరం ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా ఎన్నికల అధికారులు చారుగొండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు మహంకాళి వెంకట శ్రీనివాసరావు వంగవీటి రాజశేఖర్ ధృవీకిరించామని తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తారీఖున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఎన్నికల నిర్వహిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు వనమా కిరణ్ కుమార్ పర్యవేక్షించారు.

# 2, లక్షలు రుణమాఫీకై 27న కలెక్టరేట్ ముట్టడి

**- దొండపాటి రమేష్**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** ఎలాంటి షరతులు 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు ఈ నెల 27వ తారీకు ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి జరిగే కార్యక్రమాన్ని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఆదివారం తనికెళ్లలో పివి రావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశాల్లో వారు పాల్గొని ప్రసంగించారు ఎన్నికల ముందు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తానని డిసెంబర్ 9 2023 వరకు ఉన్న అప్పుల డేటా లో సగం మాత్రమే రైతులకు మాపి వర్తించిందని రెండు లక్షల పై ఉన్నటువంటి రైతులు అప్పులు చెల్లిస్తే మాఫీ చేస్తానని చెప్పడంతో అప్పులు తీసుకువచ్చి రెండు లక్షల పైనున్న అప్పులను చెల్లించిన మాఫీ కాకపోవటం రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఖరీఫ్ పంట పెట్టుబడి సమయంలో అప్పులు తెచ్చి బ్యాంక్ అప్పులు పెట్టి రుణమాఫీ రాక రైతులు పడే ఇబ్బంది ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదని వారు ఆరోపించారు మాఫీ కోసం పోరాటం చేస్తే రాజకీయాల కోసం అని భావించడం ప్రభుత్వ పెద్దలకు తగదని వారు తెలిపారు ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షలు ఎలాంటి షరతులు లేకుండా



రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు 27 ఉదయం 10 గంటలకు జరిగే కలెక్టరేట్ ముట్టడి ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయటానికి రైతులు కదిలి తరలి రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పివి రావు గడల శ్రీనివాసరావు యాస వెంకటేశ్వర్లు చలమల వెంకటేశ్వర్లు తుప్పత అచ్చయ్య ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతియ క్రీడల దినోత్సవ పోటీలను ప్రారంభించిన ఐటిడిఏ. పిఓ. బి.రాహుల్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 (అక్షరంన్యూస్):**

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన మరియు క్రీడల విభాగం అధ్వర్యంలో పాల్వంచ , శ్రీనివాస కాలనీ లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో జాతియ క్రీడా దినొత్సవ సందర్భంగా నిర్వహించి న ఆర్చరీ ,అథ్లెటిక్స్ క్రీడల ను ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫిసర్ బి .రాహుల్ ఐఏఎస్ ఒలింపిక్ జండా ఊపి పోటీలను ప్రారంభించారు. ,ఈ సందర్భంగా అయన మాట్లడుతూ హాకీ క్రిడాకారుడు మేజర్ ద్యాంచంద్ అత్యుత్తమ క్రీడా నైపుణ్యం తో భారత్ దేశానికి ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు గెలిచామని అందుకనే ఈ నెల 29 న మేజర్ ద్యాంచంద్ పుట్టినరోజు ను జాతియ క్రీడా దినోత్సవం గా జరుపుకొంటున్నామని, కావున క్రిడాకారులు ఆయనను స్పూర్తి గా తీసుకొని ఒలింపిక్స్ లో పతకాలు గెలుపొందలని కోరారు. అనంతరం చిన్నారుల తో కలసి ఆర్చరీ, అథ్లెటిక్స్ పోటిలలో చాలా ఉత్సంగా పల్గుని అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ,ఆర్చరీ కోచ్ కల్యాణ్ లను ఈ అంశాలలో మెళకువలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమము లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ,జిల్లా టెన్నిస్ ప్రెశిడెంట్ డాక్టరు యుగంధరెడ్డి ,కేటీపీస్ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి వై.వెంకటేశ్వర్లు ,టెన్నిస్ క్రిడాకారుడు అన్నం వెంకటేశ్వర్లు ,ఫీజికల్ డైరెక్టర్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 25 (అక్షరంన్యూస్):** దేశంలో 52 శాతం వెనకబడి ఉన్న ఓబీసీ కులాలకు కమిషన్ చైర్మన్ హోదాలో దేశమంతటా తిరిగి బీసీ కులాలకు జరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలను, అన్యాయాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు అందజేసి 27 శాతం రిజర్వేషన్ ఫలాలను అందించిన బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ ఓబిసి కులాల రిజర్వేషన్ల ప్రదాత అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. ఆదివారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ బీసీలు ఇంకా వెనుకబడి ఉన్నారని, బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమని, ఇకనైనా ఓబీసీలు అంత సంఘటనమై మండల్ ఆశయాలను సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 1918లో ఆగస్టు 25న బీహార్ లో ఒక జమీందారు కుటుంబంలో జన్మించిన బిందెశ్వర ప్రసాద్ విలాసవంతమైన జీవితం గడపాల్సి ఉన్నప్పటికీ కేవలం ఓబీసీ రిజర్వేషన్ల కొరకు నిరంతరం



ఉద్యమించారని, ఈ నేపథ్యంలో బీహార్ కు ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, కమిషన్ చైర్మన్ గా అత్యున్నత పదవులు అనుభవించినప్పటికీ , కేవలం అట్టడుగున ఉన్న పేదల కొరకు బీసీల కొరకు న్యాయం చేయడం కోసం తమ పదవులను కూడా త్యాగం చేసి న ఘనత వారికే దక్కిందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, మేకల మల్లికార్జునరావు, మేకల మహేష్, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,జక్కంపూడి వెంకటేశ్వర్లు, బద్దల శేఖర్,అరవ లాల కృష్ణ, చింతల పెద్ద వెంకయ్య చింతల చిన్న వెంకయ్య, ప్రసాద్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీ 225 రో హౌస్ విల్లాలకు నోటీసులు

**- జీవో 658 కి విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలకు నోటీసులు అందించిన అధికారులు**

**- 15 రోజుల గడువు కేటాయించడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :** గండిపేట్ మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీలో కూల్చివేతలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం సంచలనంగా మారింది. అందులోనూ చిత్రపురి కాలనీలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తుండడంతో ఒకసారిగా స్థానికులు గురయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో జీవో 658 కు విరుద్ధంగా 225 రో హౌజులను నిర్మించారు. దీంతో ఇప్పటివరకు మౌనంగా ఉన్న అధికారులు ఒక్కసారిగా కూల్చివేతల పర్వాన్ని తెరపైకి తెచ్చారు. దీంతో యజమానులు లబోదిబోమంటున్నారు. ఇప్పటివరకు ఆరు నిర్మాణాలను గుర్తించిన అధికారులు నోటీసులు ఇవ్వడంతో పాటు నాలుగు నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. మరో రెండు నిర్మాణాలను కూల్చివేయకుండా 15 రోజుల గడువు ఇవ్వడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. గడువు ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇష్టానుసారంగా గతంలో నిర్మాణాలను చేపట్టిన సమయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా




ఇప్పుడు ఒకసారిగా నిర్మాణాలను కూల్చి వేయడం ఏంటనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గత సొసైటీ సభ్యులు 2016 లోనే అనుమతులు తీసుకున్నట్లు తెలుపుతున్నారు. ప్రస్తుత సోసైటీ సభ్యులు 2022 నుంచి 250 గజాల స్థలాలకు అనుమతులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కానీ కొందరు ఈ అనుమతులు రాకుండా పలు కేసులు వేసినట్లు పాలకవర్గం తెలుపుతుండడం గమనార్హం.

## ఘనంగా సేవ్ లేక్స్ కార్యక్రమం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :** గండిపేట సొసైటీ ఆధ్వర్యంలో సేవ్ లేక్స్ కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భావితరాలకు స్వచ్ఛమైన మంచినీరు కోసం నదులు, చెరువులు, నీటి వనరులను సంరక్షించుకోవాలని అన్నారు. మనం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని దానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో సీనియర్ ఫ్యాకల్టీ సత్య శేఖర్ వర్మ మాట్లాడుతూ.. నీటిని కాపాడండి దేశాన్ని కాపాడండి అని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు నదులు సరస్సులలో పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆయన సూచించారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609